ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	పేటెంట్ ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆటోస్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

120493

సంపుటి 4 :: సంచిక 278 || విజయవాడ, ఏప్రిల్ 11, 1964 శనివారం || 6 పేజీలు :: 8 నయాపైసలు

వచ్చే జూన్ నెలలో రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ

కొత్తగా ఇద్దరిని చేర్చుకొనే అవకాశం కలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

అదనపు పనిభారం దృష్ట్యా తగు యేర్పాట్లు చేయవలసివచ్చినట్టు ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

వచ్చే జూన్ నెలలో రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ జరగవచ్చునని, మరొక ఇద్దరు మంత్రులను చేర్చుకొనే అవకాశం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ సూచన ప్రాయంగా తెలియజేశారు.

నేడిక్కడ ముఖ్యమంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ వచ్చే నెల మధ్య భాగంలో బొంబాయిలో జరుగనున్న ఎ. ఐ.సి.సి సమావేశానికి ముందుగాని, లేదా దాని తర్వాతగాని మంత్రివర్గం విస్తరణగురించి కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో తాను సంప్రతించగలనని అన్నారు.

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, మంత్రుల శాఖలలో మార్పుచేసే సమస్య ఇప్పుడు ఉత్పన్నం కాదని, మంత్రివర్గం విస్తరణ పిదప మాత్రం జరుగుతుందని అన్నారు.

తనతోసహా కొందరు మంత్రులపై "అదనపు పనిభారం" పడినదని, దాని దృష్ట్యా మంత్రివర్గం విస్తరణ అవశ్యకత ఏర్పడినదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన అనుభవాలను గురించి ముఖ్యమంత్రి వివరిస్తూ, శ్రీ కామరాజ్‌కు వేలాది ప్రజలు అఖండ స్వాగతం యిచ్చారని అన్నారు. నెల్లూరులో స్వాగత సన్నాహాలు అగ్రస్థానాన్ని పొందినవని, అయితే వరంగల్ బహిరంగ సభకు రాష్ట్రంలో జరిగిన ఇతర సభలంకంటె అత్యధికం ప్రజలు హాజరయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అదనపు భూమిశిస్తు నిరసన సత్యాగ్రహం నీరసించిపోయినదని, దాని ప్రభావం ప్రజలపై ఏవిధంగాను లేదని ముఖ్యమంత్రి వివరించారు.

పరిపాలన సంస్కరణ సంఘం

పరిపాలనా సంస్కరణ సంఘం సభ్యులు పేర్లను వచ్చే వారంలో ప్రకటించడం జరుగుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఎమెన్‌పై బ్రిటిష్ వైమానిక దాడికి సమితి అభిశంసన

న్యూయార్క్, ఏప్రిల్ 10 — మార్చి 28వ తేదీన ఎమెన్‌లోని హారిబ్ పట్టణంపై వైమానిక దాడిజరిపినందుకు ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘం నేడు బ్రిటన్‌ను అభిశంసించింది.

ప్రతీకార విధానాన్ని కూడా భద్రత సంఘం ఖండించింది.

బ్రిటన్‌ను అభిశంసిస్తూ ఐదారు కోట్ట, మొరాకోలు ప్రతిపాదించిన తీర్మానాన్ని 9-0 ఓట్లతో ఆమోదించారు. అమెరికా, బ్రిటన్లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. "నాటో"కూటం సభ్యదేశాలయిన ఫ్రాన్స్, నార్వేలు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి.

ఓటింగ్‌కు ముందు ఫ్రెంచి ప్రతినిధి శ్రీ ఎం. పీథర్స్‌కాని పారిస్‌నుంచి తాను ఆదేశాలను పొందడానికి వీలుగా సమావేశాన్ని కొలదిసేపు వాయిదావేయాలని కోరాడు. దానిపై సమావేశం 35 నిమిషాల పాటు వాయిదాపడింది. శ్రీ పీథర్స్ తిరిగి వచ్చి తీర్మానానికి అనుకూలంగా చేయెత్తారు.

అంతకు ముందు అమెరికా ప్రతినిధి శ్రీ అల్లాయ్ స్టీవెన్సన్ మాట్లాడుతూ, తీర్మానం ఒక ప్రతీకార చర్యలనే కాక, ఆ చర్యలను ప్రోత్సహించే దాడులను కూడా ఖండించాలని చెప్పారు.

దాడులు లేకపోయినట్లయితే ప్రతీకార చర్యలు కూడా వుండవని ఆయన అన్నారు.

ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చిన ఆహారధాన్యాల వర్తకుల లైసెన్సింగ్ ఉత్తరువును సవరించాలని కోరుతూ మద్రాసు నగరంలో ఏప్రిల్ తొమ్మిదవ తేదీన వెయ్యిమంది పైగా ధాన్యం వర్తకులు హర్తాల్ జరిపారు.

మైనారిటీలను హింసించే వైఖరికి స్వస్తి

ప్రపంచం మనుగడ దృష్ట్యా అవసరమని స్విస్ నాయకుని వివరణ

చండీఘర్, ఏప్రిల్ 10— స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రపంచ శరణార్థుల సంఘం అంతర్జాతీయ సంబంధాల సలహాదారు బారన్ వాన్ ట్లాచెర్జీని మొన్న ఇక్కడ మాట్లాడుతూ రూర్పు పాకిస్తాన్‌నుంచి మైనారిటీలను వెళ్ళగొట్టే విషాద సంఘటనను ప్రపంచ ప్రజలు గుర్తించి గట్టి చర్య తీసుకోవలసివున్నదని అన్నారు.

చండీఘర్‌లో పర్యటించివచ్చిన శ్రీ బారన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ప్రపంచ మనుగడకై ఈ మైనారిటీలను హింసించే చర్యకు స్వస్తి చెప్పబడాలని అన్నారు.

గత 30 సంవత్సరాల నుంచి మనం ఈ సమస్యకు లోనవుతూనే వున్నామని ఇపుడు పరిస్థితిని సింహావలోకనం చేయడానికి సమయంకాదని, ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనవలసివున్నదని ఆయన అన్నారు.

ఈ విషయంలో భారతదేశం తన బాధ్యతను గుర్తిస్తున్నదని, అయితే ఈ పెద్ద భారాన్ని ఒక్క దేశమే వహించజాలదని ఆయన అన్నారు.

దీనికై ప్రపంచ ప్రజలంతకలసి చర్య తీసుకోవలసి వున్నదని ఆయన చెప్పారు.



పాకిస్తాన్ హోం శాఖ మంత్రి శ్రీ హబీబుల్లా ఖాన్ మొన్న ఎనిమిదవ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొని నప్పటి ఫొటో

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం హక్కు

ఇంతవరకు వినియోగం కాలేదని జమ్మూ సభలో షేక్ అబ్దుల్లా ప్రకటన

ఎన్నికలద్వారా హక్కు అమలు జరిగినదన్న ఇండియా వాదంతో ఏకీభవించలేనని వివరణ

జమ్మూ, ఏప్రిల్ 10—

కాశ్మీర్ ప్రజలు ఇంతవరకు తమ స్వయం నిర్ణయాధికారం హక్కును వినియోగించుకొనలేదని షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ అబ్దుల్లా ప్రసంగిస్తూ, కాశ్మీరీలకు స్వయంనిర్ణయాధికారం హక్కు లేదని భారత ప్రభుత్వం ఎన్నడు చెప్పలేదని, అయితే రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలవల్ల, రాజ్యాంగ పరిషత్తువల్ల ప్రజలు ఆ హక్కును వినియోగించుకొన్నారని అది పేర్కొంటున్నదని తెలియజేశారు.

ఈ అభిప్రాయంతో తాము ఏకీభవించమని, రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా, అవి మోసంతో కూడినవని జనసంఘం, సోషలిస్టు పార్టీలతో సహా ప్రతిపక్షాలన్నీ ప్రకటించాయని, అభ్యర్థుల పార్లమెంటు కూడా ఎన్నికల నిర్వహణ తీరుపట్ల అసంతృప్తిని వెలిబుచ్చినదని ఆయన వివరించారు.

అందువల్ల కాశ్మీర్ ప్రజలు తమ స్వయం నిర్ణయాధికారం హక్కును వినియోగించుకొన్నారన్న సంతృప్తి తనకు కలుగలేదని, దీని వినియోగం జరిగిందో, లేదో తెలిసికొనడానికి తాను సిద్ధంగా వున్నానని ఆయన ప్రకటించారు.

ప్రస్తుతం దేశ ప్రజలను ఎదుర్కొంటున్న కాశ్మీర్ భద్రత, మతకలహాల సమస్యలను శ్రీ నెహ్రూ జీవిత కాలంలోనే పరిష్కరించవలసివున్నదని, మత విభేదాలు శాశ్వతంగా సమసిపోయేటట్టు చేయాలని, ఇండియా మనదానికి ఇది చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ పదవిలో వున్నప్పుడే కాశ్మీర్ సమస్యను కూడా పరిష్కరించడం సుసాధ్యమని ఆయన చెప్పారు.

బలప్రయోగం ద్వారాకాని, ఒత్తిడివల్లకాని కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేమని,

(మిగతా 4 వ పేజీలో)

ఆహార ధాన్యం వర్తకుల ప్రత్యక్ష చర్య

పరిస్థితిని ఎదుర్కొనడానికి సమర్థమైన ఏర్పాట్లు

హైదరాబాద్ పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

తాము కోరిన విధంగా ఆహార ధాన్యాల లైసెన్సింగ్ ఉత్తర్వును సవరించని పక్షంలో ఈ నెల 21 వ తేదీనుంచి వాణిజ్యాన్ని నిలిపివేయాలని వర్తకులు గైకొన్న నిర్ణయం దృష్ట్యా ఉత్పన్నం అయ్యే పరిస్థితిని ప్రభుత్వం సమర్థమైన చర్యలతో ఎదుర్కొనగలదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రంలో పర్యటించి ఇక్కడకు వచ్చిన పిదప ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ, జిల్లాలలో మిల్లర్లు చిల్లరవర్తకులను జతపరచుకొని ప్రభుత్వం ఇప్పటికిప్పుడే చర్య గైకొన్నదని, సరసమయిన ధరకు బియ్యం సప్లయి మిల్లర్ల వద్దనుంచి జరుగుతుందని వివరించారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రజలకు బియ్యం సరఫరా కావడానికి అవసరమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని ఈవిషయంలో సమర్థమైన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించామని ఆయన అన్నారు.

ఇదే విధంగా రాజధాని నగరంలోకూడా చర్యలను గైకొనడం జరిగిందని, ప్రభుత్వం 105 దుకాణాలను తెరచిందని. వీటికి నిజామాబాద్‌నుంచి బియ్యం సప్లయి కాగలదని ఆయన వివరించారు. ప్రభుత్వం గైకొన్న చర్యలు, ఇతర యేర్పాట్లు అందరికీ సంతృప్తికరంగా వుండగలవనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్త పరచారు.

రాజధాని నగరంలోని యేర్పాటు ఏ విధంగా వున్నదీ పరిశీలించడానికి తాను ఒకటి రెండు రోజులలో దానికి సంబంధించిన అధికారులతో చర్చలు జరపగలనని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంలోనే ఆహార ధాన్యాల వర్తకులు తాము 21 వ తేదీ నుంచి వ్యాపారాన్ని నిలిపివేయగలమని చెబుతున్న వ్యవహారం దృష్ట్యా ఉత్పన్నమయ్యే పరిస్థితిని చర్చించి, దీనిని ఎదుర్కొనడానికి అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

అయితే తాము గైకొన సంకల్పించిన చర్యలు త్వరలో జరగనున్న దక్షిణ మండల ముఖ్యమంత్రులు, ఆహార శాఖ మంత్రుల సమావేశంలో జరిగే చర్చల దృష్ట్యా వుండాలని ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని వ్యక్త పరచారు. ఈ సమావేశం ఈ నెల 14 వ తేదీన జరగవలసివున్నది. అయితే అది వాయిదా పడింది.

ఇంట నగరాలలో హోటల్స్‌లో ఆహార పదార్థాల ధరలను హెచ్చించడం విషయం అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ ఈ సమస్యను కూడా తాను అధికారులతో చర్చించగలనని ఏమి చర్యలు గైకొనవలసి వుంటుందని అనే సమస్యను పరిశీలించగలమని అన్నారు.

ధరల పెరుగుదల సమస్య దేశానికి ఎంతో ఆందోళనకరంగా వున్నదని, దీనివల్ల ప్రణాళికా పథకాలుకూడా తారుమారు అవుతున్నవని ముఖ్యమంత్రి వివరించారు.

మైనారిటీల సమస్యపై అబ్దుల్లా వైఖరి

శ్రీ చాగ్లా హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 —మతరహిత విధానంకు, మత సామరస్యాలకు షేక్ అబ్దుల్లా మెక్కువ ప్రాధాన్య మిచ్చినందుకు కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడు హర్షాన్ని తెలిపారు.

కాశ్మీర్ ప్రజల శ్రేయస్సుకు, మత సామరస్య పరిరక్షణకు కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగంగా వుండడం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

శ్రీ చాగ్లా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూ జీవిత కాలంలోనే కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని శ్రీ అబ్దుల్లా పేర్కొన్నారని, ఇది నెహ్రూ పట్ల ఆయనకు గల విశ్వాసానికి, నెహ్రూకు ఆయనకు గల మిత్రత్వానికి నిదర్శనమని చెప్పారు.

ప్రధాని నెహ్రూను కలుసుకొని వాస్తవ పరిస్థితిని గ్రహించిన తర్వాత శ్రీ అబ్దుల్లా సరిఅయిన వైఖరిని అవలంబించగలరని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఇండియాలో పర్యటన జరుపుతున్న కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రతినిధి వర్గం ఏప్రిల్ తొమ్మిదవ తేదీన బొంబాయినుంచి రైలులో అహమ్మదాబాద్ చేరుకున్నది.

బెజవాడ-మద్రాసులమధ్య విద్యుచ్ఛక్తి రైళ్లు

నాలుగవ ప్రణాళికలో ప్రవేశ పెట్టవచ్చునని కేంద్ర ఉపమంత్రి శ్రీ రామస్వామి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 10—

నాలుగవ ప్రణాళికా కాలంలో విజయవాడ-మద్రాసు, మద్రాసు-ఆర్కోణం సెక్షన్‌లలో ఎలక్ట్రిక్ రైళ్ళను ప్రవేశపెట్టవచ్చునని కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడిక్కడ వెల్లడించారు.

దక్షిణ రైల్వేలో ఈ రెండు సెక్షన్‌లలోను రద్దీ ఎక్కువని, ఈ రైల్వే మార్గాలను విద్యుదీకరణ చేయడం ఆర్థికంగాను, రవాణా దృష్ట్యాను న్యాయ సమ్మతమేనని దర్యాప్తుల్ల తెలియవచ్చిందని ఆయన చెప్పారు.

రైతులు, కార్మికుల విద్యార్థుల, యాత్రికుల బృందాలను దేశ పర్యటనకు తీసుకొని వెళ్ళడానికి వినియోగించే ప్రత్యేక రైళ్ళను నడపడంపై నిషేధాన్ని రైల్వేశాఖ ఉపసంహరించుకొన్నదని కూడా శ్రీ రామస్వామి తెలియజేశారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన ఫలితంగా 1963 జనవరిలో ఈ ప్రత్యేక రైళ్ళను నిషేధించారు.

సంగీత, నాట్య అకాడమీ గుర్తించిన వినోద ప్రదర్శనల బృందాలకు మంజూరు చేసే కన్సెషన్‌లకు 480 కిలోమీటర్లు నుంచి 800 కిలోమీటర్లకు రైల్వేశాఖ తగ్గించిందని ఉపమంత్రి చెప్పారు.

రైల్వే కన్షెషన్స్‌లో ఇంతకు పూర్వం వున్న ఉత్తర్వులు దక్షిణ ప్రాంతంలో కొండ మార్గాలకు ఉపయోగించడంలేదని, ఈ దూరాన్ని తగ్గించ వలసిందిగా వచ్చిన అభ్యర్థనలను పురస్కరించుకొని ఈ నిర్ణయం చేయడం జరిగిందని శ్రీ రామస్వామి వివరించారు.

రంగూన్, ఏప్రిల్ 10 — షాపులను, స్టోర్స్‌ను జాతీయం చేసే కార్యక్రమాన్ని మొత్తం దేశానికి విస్తరింప జేస్తూ నిన్న బర్మా విప్లవ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ ఉత్తరువు ననుసరించి ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 48 పట్టణాలలోని మూడు వేలకు పైగా ప్రయివేట్ షాపులను స్వాధీనం చేసికొన్నట్టు నేడు అధికారపూర్వకంగా ప్రకటించారు.

57 వేలమంది శరణార్థులు

మధ్యప్రదేశ్‌లో పునరావాసానికి ఏర్పాట్లు

భోపాల్, ఏప్రిల్ 10 — మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా మొన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తూర్పు బెంగాల్‌నుంచి వచ్చిన సుమారు 57 వేలమంది శరణార్థులు రాష్ట్రంలో కేంద్రం ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న మూడు శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు.

వీరికి వివిధ ప్రాంతాలలో స్థిర నివాసం కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

ఏప్రిల్ పదవ తేదీ తర్వాత శరణార్థులను ఈ శిబిరాలనుంచి తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని పన్నా, సత్నా, బుతేల్, తదితర జిల్లాలలో వ్యవసాయ కార్యక్రమాలు అప్పగించడం ద్వారా ఈ శరణార్థులకు పునరావాసం కల్పించాలని సంకల్పించినట్టు ఆయన తెలిపారు.

మద్రాసు కొత్త గవర్నర్

మద్రాసు, ఏప్రిల్ 10— శ్రీ జయచామరాజ వడయార్ మే నెల నాలుగవ తేదీన మద్రాసు గవర్నర్ పదవిని స్వీకరిస్తారని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు విలేకరులకు చెప్పారు.

గవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శ్రీ విష్ణురామ్ మేధీ వచ్చేనెల మూడవ తేదీ సాయంకాలం మద్రాసు నుంచి వెళ్లిపోతారు.

శ్రీ బజ్‌రంగ్ జూట్ మిల్స్ లిమిటెడ్
గుంటూరు
నోటీసు

మేనేజిమెంటువారికిన్నీ, కార్మికులకున్ను ప్రస్తుతం అమలులో వున్న వివాదము పరిష్కారము నిమిత్తం 21-3-64 తేదీ గల జి.ఓ 491 ద్వారా హైదరాబాద్ ఇన్‌డస్ట్రియల్ ట్రిబు నల్‌కు పంపబడియుండి 21-3-64 తేదీ గల జి.ఓ. నం 493 ద్వారా సమ్మె కొనసాగింపు నిషేధింపబడియున్న కారణములవల్ల, శ్రీ బజ్‌రంగ్ జూట్ మిల్సు అన్ని డిపార్టుమెంటులలోని కార్మికులందరున్నూ చట్ట విరుద్ధమైన సమ్మె సాగించుచున్నవారై యున్నారు.

సెంట్రల్ వేజి బోర్డువారి సిఫార్సుల అమలు విషయమై కార్మికుల ప్రతినిధులు కొన్ని ప్రతిపాదనలకు తమ ఆమోదమును తెలియబరచి, 28-2-64 తేదీన జరిగిన కన్సిలియేషన్ సమావేశములో సమ్మె జరుగదని వాగ్దాన మిచ్చి, వారే వాయిదా కోరియున్నందున 2-3-64 తేదీన యీ సమ్మె ప్రారంభించుట అన్యాయమై యున్నది.

పరిస్థితుల నన్నిటిని పరికించిన మీదట యీ అక్రమ సమ్మె కొనసాగింపు న్యాయమయిన కోర్కెల సాధింపు కొరకు కాదనియు, మేనేజిమెంటును బెదరించి, బెత్తికిన్నీ, నష్టములకున్నూ గురిచేసి వారికున్న చట్ట విహితమయిన హక్కులను వదలుకొనునట్లు చేయుటకేనని మేనేజిమెంటువారు భావించుచున్నారు. ఇట్టి ప్రవర్తన యీ కార్మికులకు క్రొత్త గాదు. చట్ట విరుద్ధమయిన యీ సమ్మెవల్ల పరిశ్రమ దెబ్బతిని నాశనమయిపోవుచున్నది. ఈ సమింపునుండి దీనిని రక్షించుటకున్నూ, స్వరక్షణార్థమున్నూ యీ సమ్మెను కొనసాగించు కార్మికుల నందరినీ పనినుండి తొలగించి మిల్లుపని సాగించుటకు క్రొత్త కార్మికులను నమకూర్చుకొను మార్గముకన్న గత్యంతరము లేకున్నది

కాని ఈ తీవ్ర చర్య తీసుకునే ముందు వివేకవంతమయిన సలహాలను పాటించి కార్మికులందరూ తిరిగి పనిలో చేరుటకు గాను తుది అవకాశము నీయవలచి మేనేజిమెంటువారు, కార్మికు లందరూ 13-4-64 తేదీన తమ షిఫ్టుల ప్రారంభ కాలములలో పనికి హాజరు కావలయునని యీ నోటీసు మూలముగా తెలియబరచుచున్నారు. కార్మికులు విధముగా పనిలోనికి రానిపక్షంలో వారికి పని చేయు యిచ్ఛ లేదనియు, చట్టవిరుద్ధమయినట్టియు, నిర్బంధయుతమయినట్టి చర్యలను కొనసాగించు నుద్దేశ్యములోనే యున్నారని భావించి ఆ తేదీన పనిలో చేరనివారి నందరిని పని నుండి తొలగించివేయుచూ కంపెనీ శ్రేయస్సు కొరకు అవసర మగు యితర చర్యలను మేనేజిమెంటువారు తీసుకొందురు.

ప్రత్యేకముగా ప్రతి కార్మికునికి నోటీసు నందజేయుట సాధ్యము కాదు కాన, యీ నోటీసును జూట్ మిల్ వర్కర్సు యూనియన్ సెక్రటరీకి జారీ చేసియు, నోటీసు బోర్డులో నంటించియు, వార్తా పత్రికలలో ప్రకటించుటయు జరిగినందున ప్రతి కార్మికునికి యీ నోటీసు నిచ్చినట్లుగానే భావింపబడును.

గుంటూరు,
9-4-64.

(సం) సి. వి. సుబ్బారావు,
మేనేజరు.

1964 ఏప్రిల్ 11 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
అధిక చైత్ర బహుళ చతుర్దశి
చతుర్దశి : రా॥ 8_58
ఉత్తరాభాద్ర : రా॥ 9_24
వర్జ్యం : ఉ॥ 8_07 నుంచి 9_37 వరకు

1964 ఏప్రిల్ 12 ఆదివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర బహుళ అమావాస్య
అమావాస్య : సా॥ 6_08
రేవతి : రా॥ 7_18
వర్జ్యం : ఉ॥ 8_21 నుంచి 9_47 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

షేక్ అబ్దుల్లా ప్రకటనలు

సాంగడం, పొరలిపోవడం పాల స్వభావం. ఇందుకు భిన్నంగా కావాలన్నా అవి సంచరించ గలవా?

తొందరపాటు చూపడం, తోచిన భావాలను తోచినట్టు ప్రకటించడం షేక్ మహమ్మద్ అబ్దుల్లా స్వభావం. ఇందుకు భిన్నంగా కావాలన్నా ఆయన వెళ్ళగలరా?

కారాగారంనుంచి విముక్తి పొందిన తర్వాత పత్రికా ప్రతినిధులతో ప్రథమంగా జరిపిన గోష్ఠిలో పోయిన పది సంవత్సరాలలో జరిగిన పరివర్తనలను పరిశీలించకముందే, ముఖ్యంగా భారత ప్రధానితో చర్చలు కొనసాగించకముందే కాశ్మీర్ సమస్య విషయమై తానేమీ చెప్పదలుచుకోలేదని షేక్ అబ్దుల్లా ప్రకటించారు. తర్వాత కొన్ని క్షణాలలోనే చాలా చాలా విషయాలను ఆయన చెప్పివేశారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం నెలకొనాలంటే, కాశ్మీర్ సమస్యను పరిష్కరించి తీరాలి; ఈ పరిష్కారం సాయుధ సంఘర్షణలద్వారా కాక, సంభాషణల ద్వారా, సమాలోచనలద్వారా జరగాలి; ఏ పరిస్థితులలోను కాశ్మీర్ విభజన జరగరాదు; ప్లెబిసైట్‌ద్వారా సమస్యా పరిష్కారం సాధ్యం కాకపోతే, అందుకు ప్రజాస్వామ్యబద్ధమైన ఇతర మార్గాలను అన్వేషించాలి—ఈ నాలుగు విషయాలను చెప్పినమీదట తాను చెప్పవలసింది ఏమి మిగిలింది? ఎంతగా మిగిలింది?

ఇప్పటి యుద్ధ విరమణరేఖ ప్రాతిపదికగా కాశ్మీర్ విభజన వివాద పరిష్కారానికి ప్రస్తుత పరిస్థితులలో ఉత్తమ మార్గం. ఇందుకు భారతదేశంలో కొన్ని వర్గాలవలె పాక్ ప్రభుత్వం కూడా అంగీకరించడం లేదు. ఈ ప్రతిపాదనను తాను సయితం వ్యతిరేకిస్తున్నట్టు షేక్ అబ్దుల్లా ఇప్పుడు స్పష్టం చేస్తున్నారు.

విభజనను ఈ విధంగా తోసిపుచ్చిన వెనుక సాయుధ సంఘర్షణ లేకుండా కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఆయన ఎంత వరకు తోడ్పడగలడన్న సందేహం తిరిగి కలుగుతున్నది. ఇది తొందరపాటుతో కూడిన అభిప్రాయంగా ఆయన భావి చర్యలు నిర్ణయించ గలిగితే, అందరికంటె ముందుగా—మిన్నగా— సంతోషించేది మేమే!

దాలీ జిన్నా పాకిస్తాన్ వాంఛను ఇదివరలో ఆశీర్వదించినట్టే, ప్రస్తుతం షేక్ అబ్దుల్లా స్వతంత్ర కాశ్మీర్ కోర్కెను రాజాజీ బాహాటంగానే సమర్థిస్తున్నారు. సిక్కిం, భూటాన్‌లకు భారత దేశంతో ఈనాడు ఎట్టి సంబంధ బాంధవ్యాలు కలవో, అట్టి వాటిని కాశ్మీర్‌తో నెలకొల్పుకొనాలని స్వతంత్ర పార్టీ సంస్థాపకుని సూచన. అయితే, సిక్కిం, భూటాన్‌లకున్న ప్రతిపత్తిని పోలిన దానికి షేక్ అబ్దుల్లా సమ్మతిస్తారా? ఆయన సమ్మతి లభించినా, ఇందుకు పాకిస్తాన్ సమ్మతించ గలదా?

సిక్కిం, భూటాన్‌లు తమ విదేశాంగ వ్యవహారాలలో మనతో సంప్రతించి, మన సలహాల ప్రకారం నడుచుకొనడానికి అంగీకరించాయి. తమ రక్షణ బాధ్యతను మనకే ప్రధానంగా అవి అప్పగించాయి కూడా. ఈ షరతులకు స్వతంత్ర కాశ్మీర్ లోబడుతుందా? ఒకవేళ దానికి అభ్యంతరం లేకపోయినా, ఇందుకు పాకిస్తాన్ సమ్మతిస్తుందా?

కాగా, ప్లెబిసైట్‌ద్వారా కాకపోతే, మరొక పద్ధతిద్వారా కాశ్మీర్ భవిష్యత్తును కాశ్మీర్ ప్రజాభిప్రాయం ప్రకారమే నిర్ణయించాలని షేక్ అబ్దుల్లా ప్రతిపాదిస్తున్నారు. అది ప్లెబిసైట్ కానివ్వండి; మరొక పద్ధతి కానివ్వండి; మతోద్రేకాలను పెంచడం, మతమే ప్రాతిపదికగా నిర్ణయాన్ని చేయించడం పాకిస్తాన్‌కు ఎంతో సులభం కాదా? ఈ ధోరణిలో కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించడమే జరిగితే, ఇండియాలో నేడున్న నాలుగైదు కోట్ల ముస్లిములకు భద్రత వుంటుందా?

నిజానికి ఇదివరలోనే కాశ్మీర్ ప్రజలు రాజ్యాంగ పరిషత్తు ద్వారా తమ భవిష్యత్తును స్వచ్ఛందంగా నిర్ణయించుకొన్నారు. తర్వాత అక్కడ రెండు, మూడుసార్లు జనరల్ యెన్నికలు జరిగినవి కూడా. ఆ పరిషత్తు నిర్మాణంవలె, జనరల్ యెన్నికల సరళి కూడా జనసంఘం, సోషలిస్టుపార్టీ మొదలైన ప్రతిపక్షాలన్నింటి తీవ్ర విమర్శలకు లోనైనట్టు షేక్ అబ్దుల్లా జమ్మూలో నిన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాటకేమిగాని, ఈ విషయమై స్వీయాభిప్రాయా లేవి? రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం తన నాయకత్వానే జరగలేదా? అది చేసిన నిర్ణయాలు స్వచ్ఛందమైనవని, వాటికి తిరుగు లేదని అప్పటిలో తానే ఎన్నో సార్లు ప్రకటించి వుండలేదా? అయినప్పుడు తానే ప్రతిపక్షాల కువిమర్శలను తన ప్రస్తుత వైఖరి సమర్థనకై ఏకరవు పెట్టడం తగునా?

విడుదలైన తర్వాత షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటనల ధోరణిని చూడగా కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఆయన ఎంత వరకు తోడ్పడగలడన్న సందేహం తిరిగి కలుగుతున్నది. ఇది తొందరపాటుతో కూడిన అభిప్రాయంగా ఆయన భావి చర్యలు నిర్ణయించ గలిగితే, అందరికంటె ముందుగా—మిన్నగా— సంతోషించేది మేమే!

నైవేలీ థర్మల్ ప్రాజెక్టు ఉత్పాదక శక్తిని 500 మెగావాట్ల నుంచి 600 మెగావాట్ల వరకు పెంచడానికి నిశ్చయించినట్టు కేంద్ర విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఏప్రిల్ 9 వ తేదీన లోకసభలో చెప్పినట్టు న్యూఢిల్లీ వార్త.

ఇండో-పాక్ చర్చలలో కొంత పురోభివృద్ధి

(3 వ పేజీ తరువాయి)

బెంగాల్ ముఖ్యమంత్రులు, హోం శాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్, కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా, హోం శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, పాకిస్తాన్‌లోని ఇండియన్ హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి, పాకిస్తాన్ తరఫున విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఖురేషీ, శ్రీ ఎం. షఫాఖ్, ఇండియాలోని పాక్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

కాందిశీకుల తొలగింపుకు సంబంధించిన కమిటీలోని పాక్ ప్రతినిధులు భారతీయ ప్రతినిధులకు జస్టిస్ జబ్బార్ కమిటీ నివేదికను అందజేసినట్టు తెలుస్తున్నది.

ఇండియానుంచి పంపివేయబడిన అక్రమ వలసదారులలో నూటికి 95.8 మంది భారత జాతీయులేనని దర్యాప్తువల్ల తేలినట్టు పాక్ ప్రభుత్వం నియమించిన జబ్బార్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. ఈ కమిటీ నివేదికను ఇంతవరకు ప్రచురించలేదు.

భారతీయ ప్రతినిధివర్గం నివేదికను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఇండియా పౌరసత్వ చట్టాన్ని జబ్బార్ కమిటీ సరిగా అర్థం చేసికొన్నట్టు కన్పించడం లేదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే అక్రమంగా వచ్చిన పాక్ జాతీయులకు నోటీసులు జారీచేసిన విషయాన్ని నిరూపించడానికి ఇండియా వద్ద గట్టి సాక్ష్యం వున్నది. అక్రమంగా వచ్చిన వారిలో కొంతమంది తాము భారతీయులమేనంటూ కోర్టులకు వెళ్ళారు. మొత్తం 174 మందిలో ఒక్క వ్యక్తి మాత్రం భారత జాతీయుడని తేలింది.

మిగిలినవి ఎలా వున్నప్పటికి ఈ విషయంలో ఉభయ దేశాల ప్రతినిధివర్గాల మధ్య ఒక అంశంపై అంగీకారం కుదిరింది.

పొరపాటుగా భారత దేశానికి చెందిన ఏ వ్యక్తినైనా పాకిస్తాన్‌కు పంపివేసిన పక్షంలో ఆ వ్యక్తి తిరిగి స్వదేశానికి రావడానికి ఇండియా అనుమతించగలదని భారత ప్రతినిధివర్గం తెలిపింది. అలాగే ఏ పాకిస్తానీయుడైనా ఇండియాలో వున్నట్లయితే అతడు స్వదేశానికి రావడానికి తమ దేశం కూడా అనుమతిస్తుందని పాక్ ప్రతినిధివర్గం కూడా తెలియజేసింది.

గత 18 మాసాలలోను 60 వేల మంది పాకిస్తానీయులను దేశం విడిచి వెళ్ళిపోవలసిందిగా భారత ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

పాకిస్తాన్‌లో తగిన భద్రత లేనందువల్ల అక్కడి ప్రజలు హెచ్చుగా ఇండియాకు వలస వస్తున్నారన్న ఆరోపణలను పాకిస్తాన్ తిరస్కరించినట్టు తెలుస్తున్నది.

ఇండియా ప్రోత్సాహంవల్ల పెక్కుమంది ప్రజలు పాకిస్తాన్‌లో తమ ఆస్తిపాస్తులను విడిచిపెట్టి భారత దేశానికి వస్తున్నారని పాక్ ప్రతినిధివర్గం వాదించినట్టు తెలియవచ్చింది.

నిన్నటి హోం మంత్రుల సమావేశంలో నెహ్రూ-లియాఖత్ ఒప్పందం నాటి వాతావరణం పునరుద్ధరణకు భారత ప్రతినిధివర్గం నాయకుడు ఎక్కువ ప్రాముఖ్యాన్ని యిచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ ఒప్పందం పరాయి ప్రభుత్వంపై మైనారిటీ వర్గాలవారి భక్తి విశ్వాసాలు పెంపొందడానికి దోహదం చేయగలదని పాక్ ప్రతినిధివర్గం అభ్యంతరాన్ని తెలిపింది.

అయితే అది అమలులోని వచ్చిన అడ సంవత్సరాలపాటు మత కలహాలు సంభవించలేదని, అందువల్ల సద్వినియోగమైనదని శ్రీ నందా వారికి సమాధానమిచ్చినట్టు తెలియవచ్చింది.

మత కలహాలు సంభవించిన ప్రాంతాలలో ఉభయ దేశాల బృందాలు సంయుక్త పర్యటన జరిపినట్టయితే ఒకరి అంతరంగిక వ్యవహారాలలోమరొకరు జోక్యం చేసికొన్నట్టు కాగలదని పాక్ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది. అయితే హైకమిషనర్లు ఈ పర్యటన జరపడానికి ఎట్టి అభ్యంతరం వుండబోదని వారు పేర్కొన్నారు.

మత కల్లోలాలను గురించి గోరంతను కొండంతలు చేస్తూ వస్తున్న వార్తలవిషయంలో నిజానిజాలు తెలిసికొనడానికి ఈ సంయుక్త పర్యటన తోడ్పడగలదని శ్రీ నందా చెప్పినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో మైనారిటీల రక్షణ : న్యూఢిల్లీలో సదస్సు

తూర్పు పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాల సమస్యను చర్చించడానికి ఏప్రిల్ 18వ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభమయ్యే అఖిల భారత సదస్సులో ఒక నిర్మాణాత్మక విధానాన్ని రూపొందిస్తారని మైనారిటీ వర్గాల రక్షణ పట్ల ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తారని తొమ్మిది మంది పార్లమెంటు సభ్యులు (పత్రికలవారు, ఇండిపెండెంట్లు, నిన్న ఇక్కడొక ప్రకటన చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో హిందూ, బౌద్ధ, క్రైస్తవ, అల్ప సంఖ్యాక వర్గాలపై కొనసాగుతున్న అత్యాచారంవల్ల వారిలో కొన్ని లక్షల మంది ఇండియాకు వలస రావడంవల్ల పెద్ద సమస్య ఎదురైనదని, దానిని సామంజస్యతతో, దృఢ నిశ్చయంతో ఎదుర్కొనవలసి వున్నదని వారు ప్రకటనలో వివరించారు.

శ్రీ ప్రకటనపై శ్రీయుతులు ఎన్. సి. చటర్జీ, హెచ్. వి. కామత్, ఎ. బి. వాజ్‌పాయ్, రామచంద్ర బడే, కర్పూరసింగ్, త్రిదీప్ కుమార్ చౌదురి, ప్రకాష్ వీర్‌శాస్త్రి, ఎం. ఎస్. అనే, విష్ణుచంద్ర పేలీలు సంతకాలు చేశారు.

గోదావరి రైలు-రోడ్డు వంతెనకు కేంద్రం ఆర్థిక శాఖ అభ్యంతరం

—రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

గోదావరి నదిపై రైలు - రోడ్డు వంతెన నిర్మాణం విషయంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కల్పించిన చిక్కుపట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆందోళన చెందుతున్నది.

గోదావరినదిపై రెండవ రైలు వంతెనను నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖ మొదట నిర్ణయించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు దానిని రోడ్డు-రైలు వంతెనగా మార్చాడానికి అంగీకరించింది.

ఇందుకు అదనంగా ఖర్చు అయ్యే రెండు కోట్ల రూపాయలలో తనభాగంగా కోటి రూపాయలను కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించింది.

కాని రైల్వేమంత్రిత్వశాఖ అదనంగా ఖర్చు చేయవలసివున్నకోటి రూపాయలనుమంజూరు చేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అంగీకరించలేదని తెలియవచ్చింది.

ఒక్కసారిగా కాకుండా, రెండు మూడు సంవత్సరాలలో ఆ మొత్తాన్ని ఖర్చుపెట్టవున్నందువల్ల ఆర్థిక శాఖ ఈ అభ్యంతరాన్ని ఎందుకు తెలిపిందో అర్థం కావడం లేదు.

రాజమండ్రి మంచినీటి సరఫరా పథకం

ఎల్. ఐ. సి. నుంచి ఋణం అందగలదని ముఖ్యమంత్రి వివరణ

రాజమండ్రి, ఏప్రిల్ 10—రాజమండ్రిలో మంచినీటి సరఫరా పథకం అమలుకు జీవిత బీమా సంస్థ నుంచి ఋణం అందుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న ఏడవ తేదీన ఇక్కడ ఒక సభలో తెలియజేశారు.

ముఖ్యమంత్రిని శాసన సభ్యుడు శ్రీ పి. వీరభద్రరావు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పోతరాజుగారల నాయకత్వాన పూలేగించారు. శ్రీయుతులు రేమళ్ళ తరుపతిరావు, నరసింహారావు, సుబ్బరాజు (చీఫ్ విప్), పల్లా వెంకట్రావు, కె. వీరన్న, ఎన్. గణేశ్వరరావు ప్రభృతులు కూడా పూలేగింపులో పాల్గొన్నారు.

బహిరంగ సభలో ముఖ్యమంత్రికి వివిధ సంస్థల తరఫున పూలమాలలు వేశారు. శ్రీ పోతరాజు స్వాగతంచెబుతూ రాజమండ్రి పట్టణానికి మంచినీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని అమలుజరిపించాలని విజ్ఞప్తి చేశారు.

హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి నిర్మాణం, సమగ్రమైన మురుగు నీటి పారుదల ఏర్పాట్ల అవసరాన్ని కూడా ముఖ్యమంత్రికి విన్నవించారు.

శ్రీ పి. వీరభద్రరావు ముఖ్యమంత్రిని సదస్యులకు పరిచయం చేస్తూ, ఆస్పత్రి నిర్మాణాన్ని, నీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని త్వరగా అమలుజరిపించాలని కోరారు.

గోదావరి కరకట్టను విస్తృతం చేయడానికి కాలదోషం పట్టిన గ్రాంటును పునరుద్ధరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి సమాధాన మిస్తూ, ఆస్పత్రి అవసరం ఈ ఏడాది కొంత వరకు తీర్చబడవచ్చునని వచ్చే యేడాది గ్రాంటు పెంచబడవచ్చునని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు యిస్తున్నప్పటికి కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కృషి చేస్తున్నప్పటికి రైలు, రోడ్డు వంతెన సమస్య అపరిష్కృతంగానే వున్నదని ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకునేటట్టు చూడడంలో తోడ్పడవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌కు కూడా విజ్ఞప్తి చేసినట్టు ఆయన పెల్లడించారు.

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం

అధ్యక్షుని ప్రకటన

రాజోలు, ఏప్రిల్ 10— తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజావత్సవాయి వెంకటకృష్ణంరాజు బహదూర్ (యం. ఎల్. ఎ.) జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా యీ క్రింది వారిని నియమిస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీయుతులు రాజా వత్సవాయి వెంకట కృష్ణంరాజు బహదూర్ (అధ్యక్షులు) సలుమూరి పోతరాజు, కోనూడు రామకృష్ణంరాజు, పంతం ప్రసాదరావు (ఉపాధ్యక్షులు), కీర్తిపాటి దయానందరాజు, చెరుకువాడ వెంకటరత్నం, నైనాల గణేశ్వరరావు(కార్యదర్శులు), రమణం రామచంద్రరావు (కోశాధికారి), రుద్రరాజు రామలింగరాజు, శ్రీపాద శరభ్చంద్రమౌళి, సదింపల్లి రామభద్రరాజు, పడాల సత్యనారాయణరెడ్డి, వి. రామకృష్ణారెడ్డి, బలుసు సర్వారాయుడు, కాంద్రు వీరన్న, ఉండవల్లి లక్ష్మీపతిరాజు, పంతం దొరయ్య, ముప్పన రామారావు, చుండ్లూడి చిన వీర్రాజు, దంటు భాస్కరరావు (సభ్యులు).

ప్రభుత్వానికి "టిస్కో" కంపెనీ చెల్లించవలసిన అప్పు

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10— ఉక్కు పై పాక్షికంగా కంట్రోల్‌ను తొలగించడంవల్ల విసూత్న పరిస్థితి ఏర్పడిందని, అందుచేత "టిస్కో" కంపెనీవారు ఋణాన్ని తిరిగి చెల్లించడానికి అనుసరించవలసిన విధానాన్ని గురించి ప్రభుత్వం చర్చలు జరుపుతున్నదని ఉక్కు, గనులు, భారీ ఇంజినీరింగ్ శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు.

"టిస్కో" కంపెనీకి మొత్తం పది కోట్ల వరకు అప్పు మంజూరైనదని, వడ్డీ కింద రెండు మొదలుకొని మూడు కోట్ల రూపాయల వరకు చెల్లించవలసి వుంటుందని మంత్రి చెప్పారు.

"టిస్కో" కంపెనీవారు వడ్డీతోసహా అప్పులు తిరిగి చెల్లించే విషయమై తుది నిర్ణయం తీసికొన్నారా అని శ్రీ వారియర్, శ్రీ ఎస్. ఎం. బెనర్జీలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు.

"కొత్త పరిస్థితి అంటున్నారు. అది ఏమిటి? అని శ్రీ బెనర్జీ ప్రశ్నించారు.

ఒప్పందం ప్రకారం అప్పు చెల్లించడానికి ప్రభుత్వం ధనాన్ని సమకూర్చవలసి వున్నదని, పరిస్థితి సంతృప్తి కరంగా లేని విషయం నిజమేనని కొన్ని రకాల ఉక్కుపై ఇటీవల కంట్రోల్‌ను తొలగించామని, దాని ఫలితంగా కొత్త పరిస్థితి ఏర్పడిందని, కావున అప్పును చెల్లించే పద్ధతి విషయమై తాము చర్చలు జరుపుతున్నామని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారం

కఠిన పదాలతో వుంటున్నదని పండిట్ కుంజ్రూ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10—ఆకాశవాణి నుంచి ప్రసారమయ్యే హిందీ వార్తలు ఎవరి కోసం అనే ప్రశ్న మొన్న ఇక్కడ ఉత్పన్నమయింది.

భారత అంజుమాన్ తరఫీ-ఎ-ఉర్దూ అధ్యక్షుడు పండిట్ హెచ్. ఎన్. కుంజ్రూ మొన్న సాయంత్రం ఇక్కడ ఉర్దూ హాలులో తన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ, ఆకాశవాణి ప్రసారంచేస్తున్న హిందీ వార్తలు సాధారణ ప్రజలకోసం ఉద్దేశింపబడినవని, అవి వారికి సులభంగా అర్థం అయేటట్టు వుండాలని, అయితే ఆ వార్తలను ఎవరూ అర్థం చేసుకోలేని స్థాయిలో వుంటున్నాయని పేర్కొన్నారు. చాలా కఠినమయిన పదజాలం ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ విధంగా ఆకాశవాణి హిందీ ప్రసారాలలో తన లక్ష్యాలను సాధించడాలదని ఆయన వివరించారు.

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు

లండన్ సభకు భారత ప్రతినిధివర్గం నియామకం

బొంబాయి, ఏప్రిల్ 10— దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు విధించే విషయాన్ని పరిశీలన జరపడానికి వచ్చేవారంలో లండన్‌లో అంతర్జాతీయ మహాసభ జరగనున్నది. దీనికి ఇండియానుంచి ఆరుగురు సభ్యులతోకూడిన ప్రతినిధివర్గం హాజరు అవుతుంది. కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు. ప్రతినిధివర్గంలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ప్రసిద్ధ న్యాయవాది శ్రీ జి. ఎస్. పాఠక్ సభ్యులుగా వున్నారు. ఈ ప్రతినిధివర్గం ఏప్రిల్ 11 వ తేదీన బొంబాయినుంచి బయలుదేరి లండన్ వెడుతుంది.

కేరళ మాజీ హోం మంత్రి శ్రీ పి. టి. బాకోకు జన్మదినం కానుకగా ఇరవై వేల రూపాయల మేరకు ఖర్చును బహూకరించినట్టు కొట్టాయం వార్త.

ఎన్. సి. సి. దళాలను పటిష్ఠం చేయడానికి దీక్షతో కృషి

కేంద్రం నిర్ణయించినట్టు శ్రీ సత్యనారాయణ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10—మొత్తందేశంలో ఎన్. సి. సి. అజమాయిషీని పటిష్ఠంగాను, సరళంగాను చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. డైరెక్టర్ "ఎయిర్ కమోడోర్" సి. సత్యనారాయణ నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీ సత్యనారాయణ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఎన్. సి. సి. రైఫిల్స్, ఎన్. సి. సి. పదాతి దళాలు సత్వరమే సదాతి దళం డివిజన్‌గా విలీనం చేయబడతాయని కూడా వెల్లడించారు. సరిగా రెండు వందల మందితో కూడిన ఎనిమిది కంపెనీలలో యూనిట్లు ఏర్పాటవుతాయి.

ఎన్. సి. సి. పదాతి దళంలోని ఉపాధ్యాయుల అలవెన్స్‌లు నెలకు 75 రూపాయలకు పెంచబడినవని ఆయన చెప్పారు.

ఇతరత్రా తీసుకు వచ్చేమార్పులలో సాంకేతిక కళాశాలకు సంబంధించి, అక్కడ ఇక మీదట పదాతి యూనిట్ల స్థానంలో టెక్నికల్ ఎన్. సి. సి. యూనిట్లు వుంటాయి. ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్, మెకానికల్, సిగ్నల్స్, ఎయిర్ సబ్ యూనిట్స్ పని చేస్తాయి.

బాలికలకు వారి సంఖ్యనుబట్టి తగినన్ని యూనిట్లు ఏర్పాటు చేయబడగలవని శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ఎన్. సి. సి. బాల బాలికలకు ప్రతి మూడేండ్లకు రెండు పర్యాయాలు 14 రోజులకు బదులుగా పది రోజులపాటు ఎన్. సి. సి. శిబిరాలు నిర్వహించడానికి నిర్ణయించినట్టు శ్రీ సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరాలు భవిష్యత్తులో నిర్బంధం చేయబడతాయి. సాంఘిక సేవా శిబిరాలు పునరుద్ధరించడానికి కూడా సంకల్పింపబడింది.

ఎన్. సి. సి. సీనియర్ ఆఫీసర్లకు ఏప్రిల్ 13 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు హైదరాబాద్‌లో పునశ్చరణ శిబిరం నిర్వహింపబడుతుందని. సోపవారం నాడు జూబిలీ హాలులో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారని శ్రీ సత్యనారాయణ చెప్పారు. దానికి దేశమంతటినుంచి దాదాపు 130 మంది సీనియర్ ఎన్. సి. సి. ఆఫీసర్లు హాజరవుతారు. శిక్షణ, సరళీకరణ, ఆచరణలో ఏకీభవత్వాలు తీసుకురావడానికి ఈ పునశ్చరణ శిబిరం ఉద్దేశింపబడింది. తద్వారా భవిష్యత్తుకు బాట వేయబడుతుందన్నారు.

ఆ శిబిరంలో కొందరు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు ప్రసంగిస్తారు. రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ప్రసంగించగలరని తెలుస్తున్నది.

శిబిరం ఆఖరు రెండు రోజులలోను, అంటే ఏప్రిల్ 23, 24 తేదీలలో దేశంలోని ఎన్. సి. సి. డైరెక్టర్స్ మహాసభ జరుగుతుందని శ్రీ సత్యనారాయణ వివరించారు.

ఇనుగుర్తి గ్రామంలో పండిత సన్మానం

ఇనుగుర్తి, ఏప్రిల్ 10—వరంగల్లు జిల్లా ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారు ఒద్దిరాజు సోదరులలో ఒకరగు డాక్టర్ ఒ. రాఘవరంగారావును ప్రజాకవి శ్రీ కోణాజి నారాయణరావు అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సన్మానం చేశారు.

ప్రముఖ కవులు, రచయితలు పండితులు, ఉపాధ్యాయులు అనేక మంది పాల్గొన్నారు. శ్రీయుతులు వి. ఎన్. ఆచార్య, సుప్రసన్న, హరేంద్రబాబు ప్రభృతులు శ్రీ రంగారావు గారి భాషా సేవను, పాండిత్యాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. సన్మాన పత్రం సమర్పించారు.

సన్మానితులు ఉచిత రీతిని సమాధానమిచ్చారు. పల్లె ప్రాంతములలో ఈ ప్రాంతర్పణ చేశారు.

మందు యిలాటి పండిత సన్మాన సభలు జరపడం యిదే మొదటిసారి. ఆంధ్రవిశారదమహా సభ్యులు శ్రీ మాడపాటి హనుమంతరావు సందేశంలకు పంపారు. వినోద ప్రదర్శనలు జరిగినవి.

తెలంగాణాలో హరిజన హాస్టల్స్ ఏర్పాటుకు కృషి

గోసవీడు సభలో మంత్రి శ్రీ అప్పారావు వివరణ

విజయవాడ, ఏప్రిల్ 10— తిరువూరు, మధిర తాలూకాల అస్పృశ్యతా నివారణ మహాసభ ఇటీవల గోసవీడులో ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘం అధ్వర్యాన శ్రీ వేదుల కూర్మయ్య అధ్యక్షతను జరిగింది. శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఢిల్లుకూరి నరసింహారావు అధ్యక్షతను జరిగిన ప్రతినిధుల సభకు రెండు తాలూకాలనుంచి సుమారు 120 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంలో శ్రీ వేదుల కూర్మయ్య, మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గారలను మేళతాళాలతో పూలేగించారు.

గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వేదుల అనంతరామశర్మ, శ్రీ ఢిల్లుకూరి నరసింహారావు గారలు నాయకులకు గ్రామ సరిహద్దుల వద్ద స్వాగత మిచ్చారు.

మంత్రి శ్రీ అప్పారావు ముందుగా పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. మంత్రి రాజేంద్రనగర్ (హరిజన కాలనీ)ను సందర్శించారు.

మహాసభవద్ద నాదస్వర విద్వాంసుడు శ్రీ షేక్ హసన్ సాహెబ్ బృందం నాదస్వర మంగళ వాద్యములతో మంత్రికి, శ్రీ కూర్మయ్యకు స్వాగతం చెప్పారు. సభకు సుమారు పది వేల మంది ప్రజలు హాజరయ్యారు.

శాసన సభ్యులు శ్రీ పేట దాసయ్య, శ్రీ దుగ్గినేని వెంకయ్య, తిరువూరు, మధిర, విస్సన్నపేట సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఎన్. రామకృష్ణయ్య, వెంకట్రావు, అవధానుల వీరాంజనేయ శాస్త్రి, ఖమ్మం, కృష్ణాజిల్లాల సంక్షేమ శాఖాధికారులు కూడా మహాసభకు వచ్చిన వారిలో వున్నారు.

తిరువూరు, మధిర తాలూకాలలో అస్పృశ్యతా నివారణకు, హరిజనోద్ధరణకు విశేష కృషిచేసిన ఆ రెండు సమితుల అధ్యక్షులను, శ్రీ లింగంపల్లి మందయ్యను, శాసనసభ్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్యను ఇద్దరు శాలువలతో సత్కరించారు.

ఆహ్వానసంఘం తరఫున శ్రీ ఢిల్లుకూరి నరసింహారావు స్వాగతం చెబుతూ ఉభయ తాలూకాలలోను అస్పృశ్యతా నివారణకు జరిగిన కృషిని సమీక్షించారు.

మంత్రి శ్రీ అప్పారావు సభను ప్రారంభిస్తూ ఆ ప్రాంతంలో అస్పృశ్యతా నివారణకు జరిగిన

ఇండో-పాక్ చర్చలలో కొంత పురోభివృద్ధి

ఉభయదేశాల హోం మంత్రుల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—

ఇండియా, పాకిస్తాన్‌ల హోం మంత్రులు తిరిగి నేటి ఉదయం సమావేశమయ్యారు. తమ చర్చలలో కొంత పురోగతిని సాధించినట్టు వారు తెలియజేశారు.

ప్రారంభ సభనాడు ఏర్పాటు చేసిన రెండు కమిటీల కృషిని గురించి ఇండియా హోం మంత్రి శ్రీ నందా పాకిస్తాన్ హోం మంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ రెండు గంటలసేపు ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు.

తిరిగి వారు మధ్యాహ్నం సమావేశమైనారు.

ఉభయం చర్చలు ముగిసిన తర్వాత ఉభయ దేశాల మంత్రులు విలేకరులతో మాట్లాడుతూ తాము కొంత పురోగతిని సాధించామని చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్, తూర్పుపాకిస్తాన్ ఆర్థిక మంత్రి శ్రీ హబీబర్ రహ్మాన్‌లు కూడా ఉభయం చర్చలలో పాల్గొన్నారు. చర్చలు చివరి భాగంలో ఉభయ పక్షాలకు చెందిన సలహాదారులు కూడా హాజరయ్యారు.

చర్చల ఫలితంపట్ల పాక్ హోం మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—

భారత ఉపఖండంలో మత సామరస్యాన్ని పునరుద్ధరించే కృషిలో ఇండియా, పాకిస్తాన్‌ల హోం మంత్రుల సమావేశం విజయవంతం కావాలని తాను కోరుకొంటున్నానని పాక్ హోం మంత్రి శ్రీ హబీబుల్లా ఖాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్వాతంత్ర్యం సిద్ధించినట్టయితే హిందువులు ముస్లింలకు ఒకరి కుత్తుకల నొకరు ఉత్తరించుకొనడానికి స్వేచ్ఛ లభించగలదనే భావంతో అనాడు పెక్కుమంది బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొనలేదని ఆయన అన్నారు.

మాజీ వాయువ్య సరిహద్దు రాష్ట్రంనుంచి వచ్చిన నిర్వాసితులు తన గౌరవార్థం చేసిన విందులో శ్రీ ఖాన్ ప్రసంగిస్తూ అన్ని వర్గాలకు చెందిన పెక్కుమంది ప్రజలు శాంతియుతంగా జీవించాలని కోరుకొంటున్నారని మిగిలిన కొద్ది మంది మాత్రం ఎల్లప్పుడు మత కల్లోలాలను సృష్టిస్తున్నారని, ఈ శక్తులను వీలయినంత శక్తిమంతంగా అణచివేయాలని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు ఒకదాని కొకటి నాశనం చేసికొనలేవని, భౌగోళిక పరిస్థితుల రీత్యా అవి రెండూ ఇరుగు పొరుగు వారిగా మసలవలసి వున్నారని, అవి సద్వర్తనులైన ఇరుగు పొరుగు వారిగా వ్యవహరించడం సముచితమని ఆయన చెప్పారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో హిందువులు శిఖులు, ముస్లింల మధ్య సత్సంబంధాలు నెలకొని వున్నాయని, మిగిలిన ప్రాంతాలవారు కూడా వీరి మార్గాన్ని అనుసరించినట్టయితే ఏమాత్రం మత కలహాలు సంభవించబోవని ఆయన చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ హోం మంత్రుల సభ విజయవంతమైనట్టయితే తన పాత మిత్రులను కలుసుకొనడానికి పలుసార్లు ఇక్కడకు రావడమే కాకుండా నిర్వాసితుల వారి పాత గృహాలకు తీసికొనివెళ్ళగలనని ఆయన హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

ఇండియా వెళ్ళితే నల్లజెండాలతో మీకు స్వాగతం యివ్వగలరని పాకిస్తాన్‌లో కొంత

(మిగతా 4 వ కాలంలో)

ఈ నెల 7 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఒక ఉత్సవంలో ఢిల్లీ జంతు ప్రదర్శనాలయంలోని పులిపిల్లను ఇండియాలో పర్యటిస్తున్న సోవియెట్ సర్కస్ బృందంద్వారా రష్యాకు బహూకరించినప్పటి చిత్రం

దేశంలో సహకారోద్యమ వ్యాప్తికి విశేషావకాశాలు

రిజిస్ట్రార్‌ల, అధ్యక్షుల సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—

ఇండియాలో ప్రస్తుతం సహకారోద్యమ వ్యాప్తికి అపారావకాశాలు కలవని కేంద్ర సమాజాభ్యుదయ, సహకార శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న ఇక్కడ ప్రకటించారు.

సహకార సంఘాల రిజిస్ట్రారులు, కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీల అధ్యక్షుల సమావేశంలో శ్రీ డే ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"విదేశ పరిస్థితులవల్ల, జాతి ఆశయాల, పార్లమెంట్ నిర్ణయాలవల్ల నేడు సహకార రంగం విస్తరణకు విశేషావకాశాలు కలిగాయి. ఆర్థిక వ్యవస్థలోని కొన్ని రంగాలలో, ముఖ్యంగా ఆహార రంగంలో ప్రయివేట్ వాణిజ్యవర్గాలు అక్రమంగా వ్యవహరిస్తున్నవి. అవి సమాజ శ్రేయస్సుకు భంగం కలిగిస్తున్నాయి. అందుచేత అటు ఉత్పత్తిదారులకు, ఇటు వినియోగదారులకు కూడా ప్రయోజనాలను చేకూర్చడానికి సమర్థ సాధన శక్తిగా సహకార రంగం విస్తరించడానికి అవకాశాలు ఏర్పడినవి.

"అంతేకాకుండా మన సోషలిస్టు వర్ధతి సామాజిక వ్యవస్థకు ఆర్థిక ప్రాతిపదికగా సహకారోద్యమాన్ని నిర్మించడానికి మొత్తం జాతి సుముఖంగా వున్నది. పార్లమెంట్‌లో ఇటీవల వ్యక్తపరచిన అభిప్రాయాలు ప్రజాభిమతాన్ని ప్రతిబింబిస్తున్నవి.

"జీవిత రంగాలన్నింటిపట్ల శ్రద్ధ చూపని పక్షంలో సమాజం పురోభివృద్ధి చెందజాలదు. దోపిడీకి సహకారం ప్రత్యామ్నాయం. ఆర్థిక రంగంలో సమాజాభివృద్ధికి అది ప్రాతిపదిక.

"నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఆర్థిక వ్యవస్థ రంగాలన్నింటిలో సహకార సంఘాలకు సముచిత స్థానం కల్పించడం లక్ష్యం కాగలదు. ప్రస్తుత సంవత్సరంలో మూడు ప్రధాన లక్ష్యాలను-వినియోగదారుల సహకార సంఘాలను పటిష్ఠం చేయడం, సహకార మార్కెటింగ్, ప్రాసెసింగ్ సంస్థలకు పూర్తి ఆర్థిక సహాయం చేయడం, సమాజంలో దుర్బల వర్గాల ప్రత్యేకావసరాల దృష్ట్యా సహకారోద్యమాభివృద్ధి-ప్రాధాన్య మివ్వనున్నాము.

"పెక్కు నిత్య జీవితావసర వస్తువుల ధరల స్థిరీకరణ సాధనలో వినియోగదారుల సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నవి. ఈ సంఘాల నిర్వహణకు తలపెట్టిన కేంద్ర పథకాన్ని ఐస్తీకు, గ్రామ ప్రాంతాలకు విస్తరింప చేయడానికి తీవ్రకృషి జరగగలదు.

(2 వ కాలం తరువాయి)

మంది హెచ్చరించారని, అయితే ఇక్కడ అలాంటి దేమీ జరుగలేదని ఆయన చెప్పారు.

శ్రీ హబీబుల్లాఖాన్ నిర్వాసితులను ఒక్కొక్కరిని కలుసుకొని వారి యోగక్షేమాలను విచారించారు.

కేంద్ర పునరావాస శాఖా మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నాకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లలోని ప్రస్తుత నాయకత్వం ఉభయ దేశాలమధ్య సత్సంబంధాలను నెలకొల్పడంలో విఫలమైనట్టయితే ఒక మహత్తర అవకాశాన్ని వాటు జారవిడుచుకొన్నట్టు కాగలదని ఆయన చెప్పారు.

హోం మంత్రుల చర్చలు: రెండవ రోజు సమావేశం వివరాలు

హోంమంత్రుల ప్రారంభ సభలో ఏర్పాటు చేసిన రెండు కమిటీలలో కాందిశీకులు. వారి తొలగింపు సమస్య పరిశీలనకు సంబంధించిన కమిటీ నిన్న సమావేశం కాలేదు.

ఉభయ వర్గాల ప్రతినిధులు తమ తమ వాదాలపై పట్టును విడువకపోవడంవల్ల పురోగతిని సాధించడం కష్టమని ఈ కమిటీ భావించింది. అందువల్ల ఉభయ దేశాల ప్రతినిధులు కమిటీ కృషిని గురించి తమ నాయకులకు తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది.

రెండవ కమిటీ నిన్న ఉదయం, సాయంకాలం సమావేశమైనది.

మత కలహాలు సంభవించిన ప్రాంతాలలో సంయుక్త పర్యటన జరపాలన్న సమస్య, నెహ్రూ-లియాఖత్ ఒప్పందం పునరుద్ధరణ సమస్య మొదలైన కొన్నిముఖ్యమైన విషయాలను మినహాయించి ఇతరత్రా ఈ కమిటీ కొంత పురోగతిని సాధించినట్టు తెలియవచ్చింది.

రెండు కమిటీల కృషిని సమీక్షించే నిమిత్తం ఉభయ దేశాల హోం మంత్రులు నిన్న మధ్యాహ్నం రెండు గంటలపాటు సమావేశమై చర్చలు జరిపారు.

ఇండియా తరపున అస్సాం, పశ్చిమ

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీలో కొనసాగుతున్న ఇండో-పాక్ సంభాషణలు

విజయవంతం కాగలదని ఆశాభావం

లోకసభలో విదేశ వ్యవహారాలశాఖ పద్దుపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—

లోకసభలో నిన్న విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్టు పద్దులపై చర్చ జరిగింది.

ఇండో-పాక్ హోం మంత్రుల సమావేశం విజయవంతం కాగలదన్న ఆశాభావాన్ని ఈ చర్చలో శ్రీ పి. కె. దేవ్ (స్వతంత్ర పార్టీ), శ్రీ జి. జి. స్వెల్ (ఇండిపెండెంట్) వ్యక్తపరచారు.

శ్రీ స్వెల్ తన శుభాకాంక్షలతో పాటు ఈ సమావేశం విఫలం కావచ్చునన్న భయ సందేహాలను కూడా వెలిబుచ్చారు.

చైనా, పాకిస్తాన్‌లతో ఏర్పడిన వివాదాలకు పరిష్కార మార్గాల అన్వేషణకై అఖిల ఆసియా రాజ్య మహాసభను - ఆఫ్రికన్ సమైక్యసాధన సంఘ వద్దకులపై ఏర్పాటు చేయాలన్న వైఖరికి ఇండియా కట్టుబడివుండాలని శ్రీ స్వెల్ కోరారు.

పాకిస్తాన్‌తోగాని, చైనాతోగాని వాటి షరతులపై ఇండియా చర్చలు జరపడానికి ప్రయత్నించా లనడం తన ఉద్దేశం కాదని, కాని పొరుగు దేశాలతో గల వివాదాలను పరిష్కరించుకుని, సామరస్యంతో జీవించడానికి ఇండియా ప్రయత్నించాలన్న విషయాన్ని గుర్తించడం అవసరమని శ్రీ స్వెల్ వివరించారు.

ప్రపంచంలో ఇండియాకు ఎట్టి అండదండలు లేకుండా చేయడంలో చైనా విజయాన్ని సాధించిందన్న వాదాన్ని ఇద్దరు కాంగ్రెసు సభ్యులు శ్రీ సేఠ్ గోవిందదాస్, శ్రీ డి. సి. శర్మ తీవ్రంగా ప్రతిఘటించారు.

అలీన విధానం ద్వారా ప్రపంచ శాంతి సంస్థాపనకు ఇండియా విశేషంగా తోడ్పడగలిగిందని, దేశ శ్రేయోభివృద్ధికి కూడా అది ఎంతగానో ఉపయోగపడిందని వారు స్పష్టం చేశారు.

విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్ పద్దులపై నేడు చర్చకొనసాగుతుంది.

చర్చ వివరాలు

శ్రీ పి. కె. దేవ్ (స్వతంత్ర-ఒరిస్సా) నిన్న లోకసభలో చర్చను పారంభిస్తూ ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఇండో-పాకిస్తాన్ హోం మంత్రుల సమావేశం తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీలకు భద్రతను చేకూర్చగల వాతావరణాన్ని సృష్టించడానికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తూర్పు పాకిస్తాన్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టడంవల్ల దాదాపు రెండు లక్షల మంది శరణార్థులు ఇండియాకు పారిపోయి వచ్చారని, రోజుకు సుమారు 5,000 మంది కాందిశీకులు ఇండియాకు వస్తున్నారని శ్రీ దేవ్ తెలిపారు.

ఇండియా సరిహద్దు స్థావరాలపై పాకిస్తాన్ రైఫిల్ దళాల కాల్పులు గురించి చేరుతున్న వార్తలుకూడా చాల బాధ కలిగిస్తున్నవని, పాకిస్తాన్‌లో చెలరేగే ప్రతి మత కల్లోలం రాజకీయ సంక్షోభానికి దారి తీస్తున్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై ఇటు ఇండియాతో చర్చలు జరుపుతూనే చైనాతో అసహజమైన పొత్తు కుదుర్చుకొని, కాశ్మీర్‌లోని వేలాది చదరపు మైళ్ళ ప్రాంతాన్ని దానికి పాకిస్తాన్ కట్టబెట్టడం చాల విడ్డూరమని శ్రీ దేవ్ చెప్పారు. అప్పటి చర్చలు విఫలం కావడానికి అదే కారణమని ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని 370 వ సూత్రాన్ని రద్దు చేయడంద్వారా ఇండియాతో కాశ్మీర్ సంపూర్ణ విలీనాన్ని సాధించడానికి సత్వర చర్యలను తీసికొనవలెనని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

జెయిల్‌నుంచి షేఖ్ అబ్దుల్లా విడుదలవల్ల హర్షం ప్రకటిస్తూ, కాశ్మీర్‌పట్ల ఇక డాతీయ దృక్పథాన్ని అనుసరించవలెనని ఆయన సూచించారు.

శ్రీ ప్రేమనాథ్ డోగ్రావంటి దేశభక్తి శక్తు లన్నింటిని సమీకరించడం ద్వారా కాశ్మీరులో జాతీయ ప్రభుత్వాన్ని సంస్థాపించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తనుక అట్టి చర్య తీసికుంటే కాశ్మీర్ ప్రజలు శాశ్వతంగా మనతోనే వుండిపోగలరని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం మచ్చుకైనా లేనప్పుడు కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహించాలని అది కోరడం హాస్యాస్పదమని శ్రీ దేవ్ తెలిపారు.

కాశ్మీర్ సమస్య భద్రతా సంఘంలో చర్చకువచ్చినప్పుడు మన ప్రభుత్వం ఒక్క సోవియెట్ వీటోపైనే ఆధారపడరాదని ఆయన హెచ్చరించారు. కాశ్మీర్ వ్యవహారాల నిజస్వరూపాన్ని భద్రతా సంఘంలోని ఇతర సభ్య దేశాలు అవగాహన చేసుకునేటట్టు చూడడానికి తగు చర్యలు తీసికొనవలెనని ఆయన కోరారు.

శ్రీ ఎం. సి. దాగ్లా భద్రతా సంఘ సమావేశానికి హాజరు కావడంతోపాటు ఇతర సభ్య దేశాలను కూడా సందర్శించి, కాశ్మీర్‌పై ఇండియా వైఖరిని వాటికి వివరించాలని ఆయన సూచించారు.

చైనీస్ గెంటివేత నిర్ణయం అమలు

భారత భూ భాగం నుంచి చైనీస్ దురాక్రమణదారులను గెంటివేయాలన్న తన ప్రతిజ్ఞను ప్రభుత్వం ఇంతవరకు నెరవేర్చలేకపోవడం విచారకరమని శ్రీ దేవ్ అన్నారు.

ఈ ప్రతిజ్ఞను నెరవేర్చకుండా చైనాతో చర్చలు జరపడానికి ప్రయత్నించడం దేశ గౌరవానికి విరుద్ధం కాగలదని ఆయన చెప్పారు.

రెండవ బాండుంగ్ మహాసభ నిర్వహణకు జరుగుతున్న ప్రయత్నాల విషయంలో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, సినో - ఇండియన్ సరిహద్దు వివాదంలో యథాతథ పరిస్థితి కాపాడుకొనడానికి వీలుగా తనతో ఇండియా చర్చలు జరిపేటట్టు చేయడానికి వేసిన ఎత్తుగడమాత్రమేనని ఆయన అన్నారు.

పొరుగు దేశాల మైత్రిని కోల్పోవడానికి అలీన విధానమే కారణమని, కావున దాన్ని విడనాడాలని ఆయన కోరారు.

ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు ఏర్పరచుకోవాలని, మరేసియాకు పూర్తి సహకారమివ్వాలని ఆయన వాదించారు.

ఉప ప్రధానిని నియమించాలని ఆయన కోరారు. అన్ని రకాల ఉపాధిగానాలకు స్వస్తి చెప్పడానికి ఇది అవసరమని ఆయన అన్నారు.

సేఠ్ గోవిందదాస్ (కాంగ్రెసు - మధ్య ప్రదేశ్) మాట్లాడుతూ చైనా దాడిని ఎదుర్కొనవలసి వచ్చిన పరిస్థితులలోకూడా అలీన విధానాన్ని విడనాడి, అన్య మార్గాన్ని అనుసరించడానికి నిరాకరించినందుకు ప్రధాని నెహ్రూను అభినందించారు. అలీన విధానం ఇండియాకు శ్రేయస్కరమనడంలో సందేహం లేదని ఆయన అన్నారు.

దేశంలో కలుగుతున్న కొన్ని పరిణామాలు తనకు ఆందోళన కలిగిస్తున్నవని, చైనానుంచి లేదా పాకిస్తాన్ నుంచి ముట్టడి ప్రమాదంకన్నా ఇవి మరింతతీవ్రతరమైనవని, ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పార్టీలోని అతివాద వర్గానికి చైనా కమ్యూనిస్టు పార్టీపట్ల భక్తి విశ్వాసాలు కలవని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బసవపున్నయ్య చేసిన ప్రకటనలో గర్భితమై వున్న మన స్వత్వం ఈ పరిణామాలో ఒకటని. ప్రజాస్వామ్యంలో వాక్స్వాతంత్ర్యం వుండగలదని అనుకున్నప్పటికీ, జాతి శ్రేయస్సుకు భంగం కలిగించే నిధంగా అట్టి స్వాతంత్ర్యాన్ని వినియోగించుకొనడానికి కూడా అనుమతించవలసిందేనా అని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగ మన్న ప్రాతిపదికపైనే పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని శ్రీ దాస్ కోరారు.

విదేశాలలో ప్రచారాన్ని నిర్వహించే శాఖను పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు.

శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ (కాంగ్రెసు-బీహార్) ఆక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఇండియా ఎన్నటికీ వదులుకొనరాదని చెప్పారు.

రష్యాకు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్‌లు చెలిమిని ఏర్పరచుకొంటున్నవని ఆయన అన్నారు.

రష్యా, అమెరికాల సద్భావాన్ని ఇండియా కోల్పోరాదని ఆయన చెప్పారు.

శ్రీ జి. జి. స్వెల్ (ఇండిపెండెంట్-అస్సాం) ప్రధానికి వ్యక్తిగతంగా జోహారు లర్పిస్తూ, కడచిన 18 మాసాలుగా వైదేశిక విధానంలో అనిశ్చిత పరిస్థితి కానవస్తున్నదని తెలిపారు.

విదేశాలలో ఇండియా రాయబార కార్యాలయాలు పనిచేస్తున్న తీరును ఆయన విమర్శించారు.

విదేశాంగ విధానాన్ని పునఃపరిశీలన జరపవలసిన సమయం వచ్చిందని ఆయన అన్నారు.

శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెసు-పంజాబ్) ప్రపంచంలో ఇండియా తన పలుకుబడిని కోల్పోలేదన్నారు. మన విదేశాంగ విధానానికి ప్రాతిపదికలుగా వున్న మౌలిక సూత్రాలు దేశ శ్రేయస్సుకు అనుగుణమైనవని చెప్పడానికి మనం సాధించిన విజయాలే నిదర్శనాలని ఆయన అన్నారు. శ్రీ శర్మ ప్రసంగం పూర్తికాక ముందే సభ నేటికి వాయిదా పడింది.

25 మంది సభ్యులతో రాష్ట్ర కార్మిక సలహా సంఘం పునర్నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

రాష్ట్ర కార్మిక సలహా సంఘాన్ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ సంఘం మూడు సంవత్సరాల పాటు తన కార్యభారాన్ని వహిస్తుంది.

పునర్వ్యవస్థీకరించిన సంఘంలో ఈ దిగువగు వారిని సభ్యులుగా నియమించారు.

ప్రభుత్వం ప్రతినిధులు: కార్మిక శాఖ మంత్రి (అధ్యక్షులు) సభ్యులు: హోమ్, పబ్లిక్ వర్క్స్, పరిశ్రమలు శాఖల, ఆరోగ్య, స్థానిక స్వపరిపాలన శాఖ కార్యదర్శులు, హోం శాఖ డిప్యూటి కార్యదర్శు, లేబరు కమిషనర్ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్, ఇ. ఎస్. ఐ. ప్రాంతీయ డైరెక్టర్, కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ డైరెక్టర్.

యజమానుల ప్రతినిధులు: శ్రీయుతులు వి. ఎల్. భండారీ, ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్, ఎస్. ఎస్. బాండ్‌మాస్టర్, జి.ఎస్. రాజు, కె. ఆర్. నందగోపాల్, ఆర్. రామానందరావు, వి. పి. రామారావు.

కార్మికుల ప్రతినిధులు: శ్రీయుతులు జి. సంజీవరెడ్డి, వి. జగన్నాథరావు, ఎం. ఎస్. ఖాన్, ఎస్. బి. గిరి, కె. ఎల్. నరసింహం, ఎస్. సత్యనారాయణ రెడ్డి, టోన్యభట్ల సత్యనారాయణ.

ప్రత్యేక ఆహ్వానితులు: శ్రీ డి. నరసింహారావు (వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధి).

ఇండియా, పాకిస్తాన్‌ల విభేదాలు

పరిష్కారానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు శ్రీ టాల్బట్ వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 10— ఇండియా, పాకిస్తాన్‌ల విభేదాలన్నింటిని - ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించే విషయంలో తోడ్పడడానికి అమెరికా వీలయిన దౌత్య మార్గాలన్నింటిని అవలంబిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్బట్ మొన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెస్ ఉప సంఘం సమావేశంలో శ్రీ టాల్బట్ ప్రసంగిస్తూ, ఉభయ దేశాల వైఖరులలో క్రమేపి మార్పురావలసి వున్నదని అన్నాడు.

వైనిక, రాజకీయ వ్యూహాలు దృష్ట్యా భారత ఉపఖండం అవిభాజ్యమని కమ్యూనిజం కాని, కల్లోలంకాని అక్కడ బయలుదేరినట్టయితే ఇండియా, పాకిస్తాన్‌ల స్వాతంత్ర్యానికి తీరని హాని కలుగగలదని ఆయన చెప్పారు.

కమ్యూనిజం ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో అమెరికా శక్తిని ఇండియా, పాకిస్తాన్‌ల శక్తిని సక్రమంగా వినియోగించడానికి వీలుగా ఆ రెండు దేశాల విభేదాల పరిష్కారానికి వీలయిన అన్ని మార్గాలను వాషింగ్టన్ చేపట్టుతున్నదని ఆయన వివరించారు

1964-65 సంవత్సరానికి సంబంధించిన అమెరికా సహాయ కార్యక్రమాల పరిశీలనకు కాంగ్రెస్ ఉప సంఘం మొన్న ఇక్కడ సమావేశమైనది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో పాక్ హోం మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—పాకిస్తాన్ హోం మంత్రి ఖాన్ హబీబుల్లాఖాన్ నిన్న పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని 45 నిమిషాలు చర్చలు జరిపారు.

ఈ సమావేశంలో ఇండో - పాకిస్తాన్ సంబంధాలను గురించి చర్చించినట్టు తెలుస్తున్నది. ఆ తర్వాత తూర్పు పాకిస్తాన్ ఆర్థిక మంత్రి శ్రీ హఫీజుర్ రహ్మాన్ శ్రీ శాస్త్రిని కలుసుకొని చర్చలు జరిపారు.

పట్టణాలలో పరపతి సౌకర్యాలు

పరిశీలక బృందం సూచన

బొంబాయి, ఏప్రిల్ 10—వ్యవసాయేతర పరపతి సంఘాలను నాలుగవ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి పట్టణాలలో సగం జనాభాకు విస్తరింప జేయడం లక్ష్యం కావాలని పరిశీలక బృందం సిఫారసు చేసింది.

105 లక్షల మంది సభ్యులను చేర్చుకొనవచ్చెనని, ప్రతి పట్టణాని కొక అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకిని ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

ఒక లక్షకు మించిన జనాభా గల పట్టణాలకు ఒకటి కంటె ఎక్కువ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులను ఏర్పాటు చేయవచ్చునని నాలుగవ ప్రణాళిక ఆఖరునాటికి మొత్తం దేశంలో 3,000 కు పైగా పట్టణ సహకార బ్యాంకులను స్థాపించాలని వారు తెలియజేశారు.

రెండు వందలు మొదలుకొని మూడు వందలవరకు పనివారు వుండే ప్రతి కంపెనీలో ఉద్యోగుల సహకార పరపతి సంఘాన్ని ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

BCM

ఎలాస్టిక్ మాంటిల్సు



ఉపయోగించండి. శ్రేష్ఠమైన రకం తక్కువ ధర, దీర్ఘకాలం మన్ను నది, గ్యారంటీకలది

తయారు చేయువారు:
బెంగుళూరు కెమికల్
బెంగుళూరు-12.

నోటీసు

1956 కంపెనీల చట్టంలోని 25 వ సెక్షన్‌కు అనుగుణంగా ఈ దిగువ పేర్లలో సంస్థలను నెలకొల్పడానికి లైసెన్సులు ఇవ్వవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తులు సమర్పించబడినట్టు ఈ నోటీసు మూలంగా తెలియజేయడ మయినది.

1. శ్రీ అరుణా హ్యాండ్‌లూమ్ మాస్టర్‌వీవర్స్ అసోసియేషన్, నెం. 9/143, సాంబుపేట వీధి, కడప జిల్లా.
2. ది పడకండ్ల హ్యాండ్‌లూమ్ ఆర్ట్ సిల్క్ స్మాల్ యూజర్స్ అసోసియేషన్, పడకండ్ల గ్రామం, ఆళ్ళగడ్డ తాలూకా, కర్నూలు జిల్లా.
3. హనాన్ హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అండ్ స్మాల్ యూజర్స్ ఆర్ట్ సిల్క్ అసోసియేషన్, పడకండ్ల, ఆళ్ళగడ్డ తాలూకా, కర్నూలు జిల్లా.
4. శ్రీ కృష్ణా హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అండ్ ఆర్ట్ సిల్క్ యూజర్స్ అసోసియేషన్, యర్నవరం పి.ఓ. కడప జిల్లా.
5. శ్రీ వేంకటేశ్వర హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, వెంపల్లి, పి. వో. కడప జిల్లా.
6. ప్రొద్దుటూరు టౌన్ హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అండ్ స్మాల్ యూజర్స్ అసోసియేషన్, 14/226 మెయిన్ బజార్, ప్రొద్దుటూరు, పి. వో. కడప జిల్లా.
7. ది విజయలక్ష్మి వెంకటేశ్వర హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, మోరగుడి, పి. వో. జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లా.
8. శ్రీ లక్ష్మీవెంకటేశ్వర హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, మోరగుడి, పి. వో. జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లా.
9. నారాయణపేట మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, పి. వో. నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లా.
10. జనగామ తాలూకా మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, పి. వో. జనగాం, వరంగల్ జిల్లా.
11. భోనగిరి తాలూకా మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, పి. వో. భోనగిరి, నల్గొండ జిల్లా.
12. కొమళ్ళ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ పి. వో. కొమళ్ళ, రమునాథపల్లి రైల్వే స్టేషన్, వరంగల్ జిల్లా.
13. ది రామా హ్యాండ్‌లూమ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, మదనపల్లి వీధి, ప్రొద్దుటూరు పి, వో. కడప జిల్లా.

వాటి పేర్లకు "లిమిటెడ్" అనే పదం కాని, లేదా "ప్రయివేట్ లిమిటెడ్" అనే పదాలు కాని చేర్చకుండా పరిమిత మయిన బాధ్యతతో కంపెనీగా నమోదవుతాయి.

2. ఈ దిగువ పేర్కొన్న ప్రధాన లక్ష్యాలతో కంపెనీలు పనిచేస్తాయి:

(1) ఆధునిక డిజైన్‌లలో చేనేత వస్త్రాల ఉత్పత్తిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో మెరుగుపరచి, అభివృద్ధిపరచడానికి కృషి చేయడం.

(2 ఎ) ప్రతిపాదించబడిన కంపెనీల ఆర్గనైజేషన్‌కు సంబంధించిన మెమొరాండం మరియు ఆర్టికిల్స్ ప్రతిని పైన ఇచ్చిన వారి చిరునామాలలో చూడవచ్చును.

3. ఏ వ్యక్తి, పరం, కంపెనీ లేదా కంపెనీలు వాటి దరఖాస్తులకు అభ్యంతరం తెలుప కోరిన, అటువంటి అభ్యంతరాన్ని ప్రభుత్వానికి ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల లోగా, "ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ, పరిశ్రమల శాఖ, ఆం. ప్ర. హైదరాబాద్" అను చిరునామాకు ఉత్తరం ద్వారా తెలియజేయాలని ఈ నోటీసు ద్వారా తెలియజేయడ మయినది.

ది 1964 ఏప్రిల్ 8 వ రోజు.

దరఖాస్తుదారులు:

1. బి. పి. సుబ్బయ్య, 2. గాజుల చిన్న బైయన్న, 3. పుత్తా సుబ్బయ్య, 4. మద్దూరు సుబ్బారాయుడు, 5. జి. సి. కొండయ్య, 6. జె. నరసింహులు, 7. జె. పుల్లయ్య, 8. దొంతి వెంకట కొండయ్య, 9. ఆత్మారాం, 10. ఎం. యాదగిరి, 11. ఎ. విఠల్, 12. డి. లక్ష్మయ్య, 13. కె. పెద్ద వీరయ్య.

ఏజెంట్లు కావలెను

ఈ దిగువ చోట్ల మా "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంటు కావలెను.

వీరమటం - శ్రీకాకుళం జిల్లా
సిరిసిల్ల—కరీంనగర్ జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్.

సూలుపై ఎక్సైజ్ సుంకం తొలగింపు సమస్య

కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ దృష్టికి తెస్తామని మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యగారి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

పత్తి నూలుపై ఎక్సైజ్ సుంకం త

భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవహారాలు:

ఏడుగురు అతివాద నాయకుల బహిష్కరణ

జాతీయ సమితికి కార్యవర్గం సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నే డిక్కడ సమావేశమై ఏడుగురు అతివాద నాయకులను పార్టీనుంచి బహిష్కరించాలని జాతీయ సమితికి సిఫారసు చేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

సెక్రటేరియట్‌కు చెందిన 12 మంది సభ్యులు వాకౌట్ చేసిన తర్వాత సమావేశం అజెండాను ఆమోదించారు. కొంత మంది సభ్యులు పార్టీ వ్యతిరేక, విచ్ఛిన్నకర కార్యకలాపాలను చేపట్టినట్టు మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ తీర్మానాలను రేపు ప్రారంభమయ్యే జాతీయ సమితి సమావేశంలో ప్రవేశపెడతారు.

నేటి సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో శ్రీయుతులు గోపాలన్, సుందరయ్య, రామమూర్తి, బసవపున్నయ్య, ప్రమోద్‌దాస్‌గుప్తా, హరేకృష్ణ కోనార్, హరికిషన్‌సింగ్ సూర్జీతులను పార్టీ నుంచి బహిష్కరించాలని పేర్కొన్నారు.

కేంద్ర కార్యవర్గం సభ్యులు 30 మందితో పాటు మధ్యప్రదేశ్, గుజరాత్, తమిళనాడ్, ఢిల్లీ శాఖల కార్యదర్శులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

వస్తుతం జైలులో వున్న కార్యవర్గ సభ్యుడు శ్రీ రణదివే మాత్రం ఈ సమావేశానికి హాజరు కాలేదు.

"అతివాదులలో" కొంత మంది "విచ్ఛిన్నకర కార్యకలాపాలపై" ముసాయిదా తీర్మానానికి తుది రూపమివ్వడానికి, అజెండాను తయారు చేయడానికి అంతకు ముందు సెక్రటేరియట్ రెండు గంటల పాటు సమావేశమైనది.

"సెంటరిస్టు"గా పరిగణించబడుతూ "డాంగే లేఖల సమస్య"పై "అతివాదులను" బలపరుస్తున్న శ్రీ భూపేష్‌గుప్తా గత కొద్దిరోజులుగా సెక్రెటేరియట్ సమావేశాలకు హాజరు కావడంలేదు.

పార్టీలో చీలికలు రాకుండా నివారించడానికి సెక్రటేరియట్‌లో కొంతమంది సభ్యులు శ్రీయుతులు రాజేశ్వరరావు, నంబూద్రిపాద్, జ్యోతిబాసు, సుందరయ్యవంటి వ్యక్తులు కలసి సంప్రతింపులు జరపాలని సూచిస్తూ సెక్రటేరియట్‌కు నేటి ఉదయం శ్రీ భూపేష్ గుప్తా ఒక లేఖ వ్రాశారు.

ప్రస్తుత సెక్రటేరియట్ ఆధీనంలో పార్టీ గౌరవానికి భద్రత లేదని శ్రీ జ్యోతిబాసు వర్తికల వారిలో చెప్పారు.

సమావేశం నుంచి నిష్క్రమించడానికి ముందు శ్రీ భూపేష్ గుప్తా సెక్రటేరియట్ సభ్యత్వానికి రాజీనామా సమర్పించారని ఆయన అన్నారు.

రేపు జరగనున్న జాతీయ సమితిలో కూడా శ్రీ డాంగే ఆయన అనుచరులు ఇదే వైఖరిని అవలంబించిన పక్షంలో పార్టీలో చీలిక వస్తుందనడంలో ఎట్టి సందేహం లేదని శ్రీ జ్యోతిబాసు ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

త్వరలోనే కొత్త పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా వేర్పాటు జరిగినట్టు ప్రకటిస్తారా లేక వచ్చే అక్టోబర్‌లో పార్టీ మహాసభ జరిగేవరకు వేచివుంటారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ జ్యోతిబాసు సమాధానమిస్తూ, తానా విషయాన్ని ఇప్పుడు చెప్పబోనని అన్నారు.

డాంగే "లేఖల" సమస్యపై శ్రీయుతులు నంబూద్రిపాద్, బాసులు అతివాదులను బహిరంగంగా సమర్థించడం ఇదే ప్రథమం.

లేఖలను పరిశీలించిన తర్వాత అవి నిజమైనవేనన్న నమ్మకం కుదిరినదని శ్రీ బాసు ప్రకటించారు. కాని శ్రీ నంబూద్రిపాద్ మాత్రం ఈ విషయంలో తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు.

స్వతంత్ర వైఖరిని అవలంబిస్తూ ప్రముఖ "సెంటరిస్టు"గా పేర్కొనబడుతున్న శ్రీనంబూద్రిపాద్ విలేకరులతో మాట్లాడుతూ, రెండు పార్టీలు వేర్పడినట్టయితే ఆ రెండింటిలో దేనిలో తాను చేరలేనని అన్నారు.

సిద్ధాంత రాజకీయ సమస్యలకు సంబంధించినంత వరకు పోవియెట్ పార్టీ అనుసరిస్తున్న వైఖరితో తాను ఏకీభవిస్తానని, యుద్ధం - శాంతి, శాంతియుత సహజీవనం, వ్యక్తి పూజ మొదలైన విషయాలలో చైనీయుల దృక్పథాన్ని తాను ఆమోదించలేనని ఆయన చెప్పారు.

చైనా - ఇండియా సరిహద్దు సమస్యపై పెకింగ్ వైఖరి కూడా తనకు నచ్చలేదని ఆయన అన్నారు.

సరిహద్దు సమస్యను గురించి ఆయన ప్రస్తావిస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీ మొదట నుంచీ రక్షణ వ్యవస్థను శక్తిమంతం చేయాలని, శాంతియుత సంప్రతింపుల ద్వారా వాదాన్ని పరిష్కరించుకొనాలని ప్రచారం చేసి వుండవలసిందని చెప్పారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని చీలదీసిన సిద్ధాంత విభేదాలు భారత కమ్యూనిస్టు పార్టీ వేర్పాటుకు కారణం కాదని ఆయన అన్నారు.

భారతదేశంలో పరిస్థితిని అంచనా వేయడంలో పార్టీ చీలిపోయినదని. ఈ విషయంలో "అతివాదుల" అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన తెలియజేశారు.

ఇదిలా వుండగా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే న్యూఢిల్లీ లో వున్నప్పుడు మకాం చేసే గృహాన్ని ఖాళీచేశారు రాజ్యసభలోని అతి

తూర్పు పాకిస్తాన్ రైల్వేగార్డు అనుచిత ప్రవర్తన

బెంగాలీ పత్రికల వార్త నిజం కాదని కేంద్ర మంత్రిణి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10—తూర్పు పాకిస్తాన్‌కు చెందిన రైల్వే గార్డు హిందూ బాలికలపై చేయి చేసుకున్నాడన్న ఆరోపణను విదేశాంగ శాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోకసభ సమావేశంలో నిరాకరించినప్పుడు సభలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇండియాకు వలస వస్తున్నవారు ప్రయాణం చేస్తున్న రైళ్ళను నిలిపివేస్తున్నారని శ్రీ కపూర్‌సింగ్. మరికొంతమంది సభ్యులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీమతి మీనన్ సమాధాన మిచ్చిన సందర్భంలో పై విధంగా చెప్పారు.

హిందూ బాలికలపై చేయి చేసుకున్నాడన్న ఆరోపణపై మహమ్మద్ నూర్ అలీ అనే తూర్పు పాకిస్తాన్‌కు చెందిన రైల్వే గార్డును భారతీయ పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నట్టు పశ్చిమ బెంగాల్‌లో పత్రికలు (ఇంగ్లీషు పత్రికలు కావు) ప్రచురించిన వార్తలు ప్రభుత్వం దృష్టికి వచ్చినవా అని శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూనిస్టు) ప్రశ్నించారు. ఆ వార్తలు నిజమేనా అని, నిజం కాని పక్షంలో తప్పుడు వార్తలు ప్రకటించిన పత్రికలపై తగు చర్యలు ఎందుచేత తీసుకొనలేదనికూడా ఆమె ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్ పత్రికలు పై వార్తను ఆలిశమోక్తులతో ప్రచురించినందువల్ల, వాటిపై ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకొనలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానం చెప్పారు.

మంత్రిణి ప్రకటన సరికాదని శ్రీ ఒ. ఎస్. పేర్వా, శ్రీ అర్. వి. జేడ్, శ్రీ కచ్ వాయియా (అందరు జనసంఘం సభ్యులే)లు సవాల్ చేశారు.

శ్రీ పేర్వా పై వార్తలను ప్రచురించిన పత్రికలను సభవారికి చూపుమా. ఈ పత్రికలు ప్రచురించే వార్తలలో తనకు పూర్తి నమ్మకం కలదన్నారు.

ఆ వార్త అబద్ధమైతే దానిని ఖండిస్తూ ప్రభుత్వం ఎందుకని ప్రకటించలేదని ఒక సభ్యుడు ప్రశ్నించారు.

రాజస్థాన్ వ్యవసాయమంత్రి శ్రీ నథురామ్ మిర్దా చేసిన విమర్శలపట్ల నిరసన సూచకంగా నేడు అసెంబ్లీ నుంచి ఫ్రీడమ్ 9వ తేదీన సోషలిస్టు, ప్రజా సోషలిస్టు, ఇండిపెండెంట్ సభ్యులు వాకౌట్ చేశారని జైపూర్ వార్త.

విజయవాడలో శ్రీ జి. ఎన్. రాజు ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రసంగిస్తున్న పి. సి. సి. అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య పథకాలకు కేంద్రం సహాయం

గత ఏడాదిలో రు 60 లక్షలు ఇచ్చినట్టు డాక్టర్ సుశీలా నయ్యర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—మెడికల్ కాలేజీలకు సంబంధించిన పథకంతో సహా కేంద్ర సహాయ పథకాలను ఆంధ్రప్రదేశ్‌కు గత ఏడాదిలో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ఇ. మధుసూధనరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తృతీయ ప్రణాళికలోకేంద్రం సహాయ పథకాలను చెల్లింపు పద్ధతి ప్రాతిపదికగా మొత్తంగా ఈ మొత్తాలను మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు.

వైద్య కళాశాలల విస్తరణకు అత్యవసర పథకం క్రింద గత ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌కు 4.90 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని డాక్టర్ నయ్యర్ వెల్లడించారు.

వైద్య కళాశాలలో అదనంగా చేరే విద్యార్థుల ప్రాతిపదికపై ఈ ఏడాదిలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బు కేటాయించగలదని ఆమె అన్నారు.

షేక్ అబ్దుల్లా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రజల హృదయాలను మనం చూరగొనాలని ఆయన అన్నారు.

బ్రిటిషర్లు మనను దౌర్జన్యంతో పరిపాలించారని. మన హృదయాలను చూరగొనలేకపోవడంవల్లనే వారు ఇండియాను విడిచిపెట్టవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

గత 11 సంవత్సరాలలోను ఈ రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగినదీ ప్రజలు గుర్తుకు తెచ్చుకొనాలని, 1953 అగస్టు తొమ్మిదవ తేదీన (అంటే షేక్ అబ్దుల్లా అరెస్టయిన రోజున) ఏ పరిస్థితిలో వున్నామో నేడు కూడా అదే పరిస్థితిలో వున్నామని, మన వివాదాలు కొనసాగుతూనే వున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఓరిమి, నిజాయితీ, ప్రేమాభిమానాలవల్లనే కాశ్మీర్ సమస్యను పరిష్కరించగలమని ఆయన చెప్పారు.

శ్రీ అబ్దుల్లా ఇంకా ఇలా అన్నారు; "అటు ఇండియా వైపుకు గాని, ఇటు పాకిస్తాన్ వైపుకుగాని మొగ్గని వారు కొందరు వున్నారు. వారు ఇండియా, పాకిస్తాన్‌లలో ఎవరేమి చెబితే గుడ్డిగా అనుసరిస్తున్నారు. ఇది తమకు క్షేమదాయకమా, కాదా అన్న విషయాన్ని వారుఆలోచించరు. కాశ్మీర్ ప్రజలు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదని నేను అభిప్రాయపడుతున్నాను.

"తమ మంచినిగురించి తాము నిర్ణయించుకొనడానికి కాశ్మీర్ ప్రజలకు హక్కు వున్నది. గొర్రెల మందలా ఎలాబడితే అలా వ్యవహరించ కూడదు. వారు తమను గురించి తాము ఆలోచించుకొనాలి. ఇండియా, పాకిస్తాన్‌లు వారిని గురించి ఆలోచించకూడదు.

"ఇండియా, పాకిస్తాన్‌లో సంభవిస్తున్న సంఘటనలకు కాశ్మీర్ గురిఅవుతున్నది.సరిహద్దులలో నివసిస్తున్న ప్రజలను ఒక్కమారు చూడండి! ఎంత త్వరగా అస్తిపాస్తులను కోల్పోయి తుపాకీ గుళ్ళకు ఆహుతి అవుతున్నారో? సరిహద్దులలోని ఈప్రజలు మన బంధు మిత్రులే!"

"గత పది సంవత్సరాలుగా నాపై భయంకరమైన ప్రచారం జరిగింది. పాకిస్తాన్ ఏజెంట్‌గా నాపై ముద్ర వేశారు. పాకిస్తాన్ ఈ రాష్ట్రంపై దురాక్రమణ జరిగినపుడు, ఇక్కడ యుద్ధం ప్రజ్వరిల్లినప్పుడు నన్నెవరు పాకిస్తాన్ ఏజెంట్‌గా పేర్కొనలేదు. ఆ తర్వాత ఎందుకు ఆ ముద్ర వేశారో నాకు తెలియడంలేదు.

"నేను అటు పాకిస్తాన్‌దగాని. ఇటు ఇండియాదగాని, ఏజెంటును కాను. నా ప్రజలతో కలసిమెలసి నడిచేసే ఒక వ్యక్తిని. 40 లక్షలమంది కాశ్మీరీ ప్రజలు ప్రతికీపుంటే నేను బ్రతికిపుంటాను. వారు మరణిస్తే నేనూ మరణిస్తాను. ఇండియా,పాకిస్తాన్‌లలో ఏదేశమైనా లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు నేను సమ్మతించను.

"ఐక్యరాజ్య సమితి, అమెరికా నేనలు కాశ్మీర్‌లో దింపడానికి నేను ప్రయత్నించినట్టు కూడా ఒక ఆరోపణ వచ్చింది. అమెరికా అధ్యక్షునివద్దనుంచి నాకు ఒక లేఖ వచ్చినట్టు కూడా ప్రచారం జరిగింది. అయితే నాకీ విషయం లేమీ తెలియవు.

"అందువల్లనే నాపై కేసును ఉపసంహరించుకొనడం జరిగింది. న్యాయస్థానం ద్వారా నానిర్దోషిత్వాన్ని నిరూపించుకొనాలనుకొనలేదు. అంతకంటే పెద్ద న్యాయస్థానమైన ప్రజల తీర్పు ద్వారా నా నిర్దోషిత్వాన్ని లోకానికి చాటాలని కోరుకొన్నాను."

సాదిక్‌తో అబ్దుల్లా భేటీ

మధ్యాహ్నం భోజనం ముగిసిన తర్వాత శ్రీ అబ్దుల్లా కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్‌ను కలుసుకొన్నారు.

మీర్జా అఫ్జల్‌బేగ్, జి. ఎల్. దోగ్రా, సయ్యద్‌మీర్ ఖాసిమ్, త్రిలోచన్‌దత్తులు కూడా వీరి సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని గురించి వారు చర్చించినట్టు అభిజ్ఞవర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

అబ్దుల్లా విడుదలకు పి. ఎస్. పి. హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 — షేక్ అబ్దుల్లా విడుదలకు ప్రజా సోషలిస్టు పార్టీ తన హర్షాన్ని వ్యక్తంచేస్తూ ఇండియా, కాశ్మీర్‌ల ప్రయోజనాలకు ఇది చాలా అవసరమని ప్రకటించింది.

జయప్రకాశ్ నారాయణ్ అభినందనలు

పాట్నా, ఏప్రిల్ 10 — షేక్ అబ్దుల్లాను విడుదల చేసినందుకు, కాశ్మీర్ కుట్ర కేసును ఉపసంహరించినందుకు తన సంతోషాన్ని తెలుపుతూ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అబ్దుల్లాకు నిన్న తంతి యిచ్చారు.

ఇండియా, పాకిస్తాన్‌లను వేరు పరచిన కాశ్మీర్ ఆ రెండింటిని కలిపే వారధి కావాలని, శ్రీ అబ్దుల్లా వారధి నిర్మాత కావాలని శ్రీ నారాయణ్ తన తంతిలో పేర్కొన్నారు.

అఫ్రో - ఆసియన్ రాజ్యాల ద్వితీయ మహాసభ

వలసతత్వ నిర్మూలనకు తోడ్పడగలదని జకర్తాలో శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

జకర్తా, ఏప్రిల్ 10 — వలసతత్వం ఏ రూపంలోవున్నా దానిని రూపుమాపడానికి జాతి విచక్షత లేకుండా ప్రజలందరి గౌరవం సమానత్వం పునరుద్ధరణకు ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల ద్వితీయ మహాసభ తోడ్పడ గలదని ఇండియా ఆహార వ్యవసాయశాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

నే డిక్కడ ప్రారంభం కానున్న ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల ద్వితీయ మహాసభ సన్నాహక సమావేశంలో పాల్గొనడానికి శ్రీ స్వర్ణసింగ్ మొన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

1955 లో జరిగిన బాండుంగ్ సమావేశానంతరం ఆసియా, ఆఫ్రికాలలో పెక్కుదేశాలు స్వాతంత్ర్యాన్ని పొందినవని, అప్పన్నీ ద్వితీయ మహాసభలో కలుసుకొనడం ముదావహమని ఆయన చెప్పారు.

సన్నాహక సమావేశం విజయవంతం కావడానికి తమ ప్రతినిధివర్గం శాయశక్తులా ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.

ఆసియా, ఆఫ్రికాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో ప్రజల జీవన పరిస్థితిని మెరుగుపరచి, ఆర్థికాభివృద్ధిని సాధించే కృషిని మహాసభ చేపట్టగలదని తాను ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

పట్రాయ గవర్నర్ శ్రీ ఫణిబాబు మీడియా ఏప్రిల్ 10 వ తేదీన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి డెవలప్‌మెంట్ బ్లాకులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

న్యూయార్క్ కాటన్

	న్యూయార్క్, ఏప్రిల్ 9—
ఓపెనింగ్	33 20
క్లోజింగ్	33.80

అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయుల సమస్య

హోం మంత్రుల సమావేశంలో ఉభయ పక్షాలమధ్య విభేదాలు తలయెత్తినట్టు వార్త

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

ఇండియాలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులను తిరిగి పంపివేసే సమస్యపై ఇక్కడ జరుగుతున్న హోం మంత్రుల సమావేశంలో ఉభయపక్షాల మధ్య అభిప్రాయ భేదాలు తలయెత్తినందువల్ల చర్చలు ముందుకు సాగడం లేదని తెలియవచ్చింది.

ముఖ్యంగా పాకిస్తానీయుల బహిష్కరణ సమస్యపై ఉభయపక్షాల మధ్య చర్చలు క్లిష్ట దశలోకి ప్రవేశించినవని అందుచేత, దీనిపై పరిష్కారం కుదిరే అవకాశాలు కనుచూపు మేరలో కూడా కానరాదడం లేదని సమావేశ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అన్ని సమస్యలపైన మొత్తం మీద ఒప్పందానికి రాగలిగిన పక్షంలోనే ఇరుపక్షాల వారు కొన్ని విషయాలలో సడలింపు వైఖరిని అనుసరించే సూచనలు కలవని తెలుస్తున్నది.

1950 లో కుదుర్చుకున్న నెహ్రూ-లియాఖత్ అలీఖాన్ ఒప్పందంలో పేర్కొనబడిన, కొన్ని అంశాలను సవరించాలని భారత ప్రతినిధి వర్గం చేసిన సూచనను పాకిస్తాన్ ఆమోదించడం లేదని తెలియవచ్చింది.

అల్ప సంఖ్యాక వర్గాలకు తగు రక్షణ కలిగించాలని, రాకపోకల విషయంలో వారికి స్వేచ్ఛ ఇవ్వాలని నెహ్రూ - లియాఖత్ ఒప్పందం కుదుర్చుకొనబడింది.

మైనారిటీలకు కొన్ని ప్రత్యేకతలు కలుగజేస్తున్న ఈ ఒప్పందం సముచితం కాదని పాకిస్తాన్ ప్రతినిధివర్గం తన అభిప్రాయాన్ని ప్రకటించింది.

పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలకు పూర్తి రక్షణ కలిగించే చర్యలు తీసుకొనాలని శ్రీ నందా కోరినట్టు తెలుస్తున్నది.

ఆ విధంగానే వలస రాదలచిన వారికి సురక్షితంగా ప్రయాణం చేయుటకు సదుపాయాలను కలిగించాలనికూడా ఆయన కోరారు.

భారత హైకమిషన్‌కు చెందిన ప్రాంతి కార్యాలయాలను తూర్పు పాకిస్తాన్‌లోని వివిధ కేంద్రాలలో ప్రారంభించడానికి అనుమతించాలని, ఇండియాకు వలస రాదలచిన మైనారిటీ వర్గాలవారు వీసాలు సంపాదించుకునేనిమిత్తం ఢాకా వరకు వెళ్ళకుండా చేయడానికి ప్రాంతి కార్యాలయాలు తోడ్పడ గలవని ఆయన చెప్పారు.

అక్రమంగా ప్రవేశించేవారి పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఇండియా, పాకిస్తాన్‌ల తరపున ఒక్కొక్క న్యాయమూర్తి, ఉభయులకు ఆమోదకరమైన మూడవ వ్యక్తి సభ్యులుగా గల అంతర్జాతీయ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని పాక్ ప్రతినిధివర్గం చేసిన సూచనను ఇండియా తిరస్కరించింది. అక్రమంగా ప్రవేశించే వారి పౌర సత్వాన్ని నిర్ణయించడంలో ఏ దేశానికి అదేశమే సర్వాధికారాలు కలిగి వున్నదని. ఈ విషయంలో బయటి వారి జోక్యానికి తావులేదని భారత ప్రతినిధివర్గం తన అభిప్రాయాన్ని ప్రకటించింది.

సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ కుమారయ్యమృతి

హైదరాబాద్, ఏప్రిల్ 10 — రాష్ట్ర నేర పరిశోధనప్రత్యేకశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.వి. శ్రీ కుమారయ్య నిన్న ఉదయం కొత్తగూడెం అనుపట్రలో మరణించారని. ఇక్కడి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం చేరింది.

శ్రీ కామలాచ్, శ్రీ ప్రభాకరరెడ్డి, ప్రజలపక్షపు ప్రభృతులు పెడుతున్న కాలుకు, మందు పేలుతున్న పైలట్ కాలులో శ్రీ కుమారయ్య వున్నారు. ఈ పైలట్ కాలు గత సోమవారం నాడు అల్లాడుతో ఘర్షణలో మధ్య బోల్తాపడిన ఫలితంగా శ్రీ కుమారయ్య, మరి ఆరుగురు గాయపడ్డారు.

గాయపడినవారిని వెంటనే కొత్తగూడెం అనుపట్రలో చేర్చారు. శ్రీ కుమారయ్య తీవ్రంగా గాయపడినందువల్ల మరణించినట్టు సమాచారం చేరింది.

పార్లమెంటు సభ్యుల వేతనాల హెచ్చింపు బిల్లు ప్రతిపాదన

నిరసనగా లోకసభ నుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10— పార్లమెంట్ సభ్యుల వేతనాలను, భత్యాలను పెంచాలని కోరుతూ ఒక సభ్యుడు ప్రతిపాదించిన అనధికార బిల్లుపై నిరసనగా డాక్టర్ రామమనోహర లోహియా, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ హెచ్. సి. కచ్‌వాయలతో సహా పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు నేడు లోకసభ నుంచి వాకౌట్ చేశారు.

ఈ బిల్లు ప్రతిపాదనపై ఓటింగ్ తీసుకొనవలసినదిగా ప్రతిపక్షంవారుకోరగా ఓటింగ్‌లో బిల్లు ప్రతిపాదనకు అనుకూలంగా 96 మంది, వ్యతిరేకంగా 12 మంది ఓటు చేశారు. ఇద్దరు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఆ తర్వాత ప్రతిపక్షాలకు చెందిన పెద్ద మంది వాకౌట్ చేశారు.

అంతకు ముందు శ్రీ రఘునాథ్ సింగ్ (కాంగ్రెస్) పార్లమెంట్ సభ్యుల వేతనాలను, భత్యాలను పెంచాలని కోరుతూ ఒక బిల్లును ప్రతిపాదిస్తూ ధరల పెరుగుదల దృష్ట్యా ఇది అవసరమని అన్నారు.

పార్లమెంట్ సభ్యుల వేతనాలను నెలకు 400 నుంచి అయిదువందల రూపాయలకు, దినభత్యాన్ని 21 రూపాయల నుంచి 31 రూపాయలకు పెంచాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ఢిల్లీకి 750 కిలోమీటర్లకంటే ఎక్కువ దూరంలో నివసిస్తున్న సభ్యులకు ఒకటి, రెండుసార్లు విమాన ప్రయాణానికి అనుమతిందడానికి కూడా అవకాశం కల్పించాలని ఆ బిల్లు ఉద్దేశించింది.

బిల్లును ప్రవేశపెట్టడానికి శ్రీ రఘునాథ్ సింగ్ లేచి నిలబడిన వెంటనే శ్రీ రాజేశ్వర్ యాదవ్ (సోషలిస్టు) లేచి ప్రయివేట్ బిల్లును ప్రతిపాదించడానికి కనీసం ఒక నెల రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలని, శ్రీ రఘునాథ్ సింగ్ ఏప్రిల్ 3వ తేదీన మాత్రమే నోటీసు ఇచ్చినందువల్ల దీనికి అనుమతించరాదని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు.

ఈ బిల్లును ప్రతిపాదించడానికి సభ్యుల స్పీకర్ అనుమతి పొందాలని పేర్కొంటూ డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి శ్రీ రాజ్ సేవక్ యాదవ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను త్రోసిపుచ్చారు.

ఈ బిల్లును ప్రతిపాదించడానికి శ్రీ ఎస్. ఎం. బెనర్జీ యత్నించగా ఈ దశలో దీన్ని ప్రతిపాదించరాదని, చర్చ సందర్భంలో మాత్రమే వ్యతిరేకించవలసిన అవకాశం వుంటుందని శ్రీ కృష్ణమూర్తిరావు చెప్పారు.

మిజో కొండలలో అయిదు వేల మంది పాక్ నిర్వాసితులు

లోకసభలో శ్రీ నన్దా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 — తూర్పు పాకిస్తాన్ నిర్వాసితులు గారో కొండలతో పాటు మిజో కొండలలోకి కూడా ప్రవేశించారని పునరావాస శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ జి. జి. స్వెల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మిజో కొండలలోకి అయిదు వేల మంది నిర్వాసితులు ప్రవేశించినట్టు తనకు ఈ ఉదయం ఒక టెలిగ్రాం అందినట్టు చెప్పారు.

పాకిస్తాన్ నుంచి వస్తున్న నిర్వాసితులలో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులవున్నారు. గారో కొండలలోకి వచ్చిన పాక్ నిర్వాసితుల సంఖ్య 75 వేలు.

మిజో కొండలలో వేలాది బౌద్ధ శరణార్థులు తలదాచుకొంటున్న విషయం వాస్తవమేనా, వారికి పునరావాస సౌకర్యాలు కల్పించే విషయాన్ని ప్రభుత్వం పునరావాస సౌకర్యాల కమిటీ పరిశీలనకు తీసుకుని వెళ్ళిందా అని శ్రీస్వెల్ ప్రశ్నించారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వస్తున్న కాందిశీకులవల్ల ఉత్పన్నమైన సమస్యలను గురించి పరిశీలించ వలసిందిగా కేంద్ర స్థాయిలో కార్యదర్శులతో ఒక సంఘాన్ని నియమించడం జరిగిందని శ్రీ ఖన్నా చెప్పారు.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ జోక్యం కలిగించుకొన్నే ఫలితంగా రాజఘాట్ వద్ద యాభయి మంది వంజారా హరిజనులు పదకొండు రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను ఏప్రిల్ ఎనిమిదవ తేదీ రాత్రి విరమించినట్టు న్యూఢిల్లీ వార్త.

అస్సాంలోకి పాక్ పౌరుల అక్రమ వలసల నిరోధం

ప్రస్తుత ప్రధాన సమస్య అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

అస్సాంలోని పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని అరికట్టడమే ప్రస్తుత ప్రధాన సమస్యఅని ప్రధాని నెహ్రూ నే డిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో చెప్పినట్టు తెలియవచ్చింది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో అస్సాంలోకి వస్తున్న పాకిస్తాన్ అక్రమ వలసల సమస్యను గురించి చర్చించారు.

ఈ సమస్య పట్ల గట్టి వైఖరిని అవలంబించాలని అస్సాం సభ్యుడు శ్రీ డి. బసుమతారి కోరినట్టు తెలియ వచ్చింది.

అక్రమంగా వలస వచ్చిన పాకిస్తానీయులందరినీ 1965 మార్చి లోగా పంపించివేయాలని ఆయన సూచించారు. అలాగాని పక్షంలో కాశ్మీర్‌లో ఎదుర్కొన్న చిక్కులనే అస్సాంలో కూడా ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం కార్యదర్శి శ్రీ రఘునాథన్‌సింగ్ మాట్లాడుతూ అస్సామ్, కాశ్మీర్‌లతో కేంద్రప్రభుత్వానికివున్న సంబంధాలు రోజు రోజుకు బలహీనపడే పరిస్థితి వస్తున్నదని కొంతమంది ఆందోళన వెలిబుచ్చారని. ఈ రెండు రాష్ట్రాలు మరికొంతకాలానికి భారత దేశం నుంచి విడిపోయే దశ కూడా రాదచ్చునన్న అభిప్రాయాన్ని ప్రకటించారని, చెబుతూ ఈ పరిస్థితి సంభవించగలదని కలలో కూడా ఊహించవద్దని వివరించాడు. ఇందుకు భారత ప్రజలు ఎన్నటికీ అంగీకరించ జాలరని అన్నారు.

ఒక వ్యక్తి అక్రమంగా ప్రవేశించాడా లేదా అన్న విషయాన్ని నిర్ణయించడానికి 1951 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొనాలని అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు సూచించిన విషయాన్ని శ్రీ బసుమతారి సమావేశంలో పేర్కొన్నారు.

1953, 1957 సాధారణ ఎన్నికల జాబితాలను చౌకీదారి, పంచాయతీ రికార్డులను ఇందు నిమిత్తం ప్రాతిపదికలుగా తీసుకొనవచ్చునని మరికొంతమంది సభ్యులు సూచించారు.

ఈ సమస్యను అస్సాం ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి విడిచి పెట్టాలని కార్యవర్గం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

భూటాన్ ప్రధాని హంతకునిపై కేసు

జాంబే విచారణ

కలకత్తా, ఏప్రిల్ 10—భూటాన్ ప్రధాని దోర్జీని హత్య చేసినట్టు ఆరోపించబడిన జాంబేపై కేస

మండవల్లిలో అగ్ని ప్రమాదం

పాఠశాల భవనం దగ్ధం

బందరు, ఏప్రిల్ 10—కృష్ణాజిల్లా మండవల్లి గ్రామంలో మొన్న మూడవ తేదీన అగ్ని ప్రమాదం జరిగినది. అయిదు ఇండ్లు తగులబడి పోయినవి. వాటిలో ఎలిమెంటరీ స్కూలు, ఒక ఉపాధ్యాయుని గృహం కూడా వున్నవి.

గుడివాడ అగ్నిమాపక దళంవారు మంటలను అదుపులోనికి తెచ్చారు. అస్తి నష్టం అయిదు వేలకు వుంటుందని అంచనా వేయబడింది.

నిడదవోలులో చౌకబియ్యం డిపోలు

మండల కాంగ్రెసు అభ్యర్థన

నిడదవోలు, ఏప్రిల్ 10—నిడదవోలు మండలి కాంగ్రెసు సంఘంవారు శ్రీ చెన్నాపురపు భాస్కరరావు అధ్యక్షతను సమావేశమై నిడదవోలు ప్రజలకు బియ్యం దొరుకక చాలా కష్టాలు పడుతున్నారని, కావున ప్రభుత్వం వెంటనే నిడదవోలులో చౌక బియ్యపు డిపోలు తెరవాలని కోరుతూ తీర్మానించారు.

నిడదవోలులో ప్రభుత్వ అనుపత్రికి అనుబంధంగా వుండే స్థల సేకరణకు ఈ దిగువ వారితో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు: శ్రీయుతులు గ్రంథి నూకరాజు, షేక్ మీరా మొహిద్దీను, ఎస్. నారాయణ్. జనాబ్ అలీ.

కాకినాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ

అతివాదులపై చర్య గైకొనాలని జాతీయ సమితికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఏప్రిల్ 10—కాకినాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ డాక్టర్ దున్న సుబ్బారావు అధ్యక్షతను ఇటీవల ఇక్కడ సమావేశమైనది.

అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగేపై అహింసారంగంగా ఆరోపణలను చేస్తూ పార్టీ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నవారిపై క్రమశిక్షణ చర్య తీసుకొనాలని అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ కాకర్ల నారాయణరావును రెండు సంవత్సరాలపాటు పార్టీనుంచి తొలగిస్తూ పేర్కొన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

తెనాలి తాలూకా యలవర్రులో పంచాయతీ కార్యాలయం భవనానికి మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రారంభోత్సవం జరిపినప్పుడు తీసిన ఫొటో

దేశంలో పాకిస్తాన్ ఏజెంట్ల పట్టివేత

ప్రభుత్వం విఫలమవుతున్నదని నెల్లూరు సభలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 10—భారత దేశంలోని పాకిస్తాన్ ఏజెంట్లను పట్టి వేయడంలో ప్రభుత్వం విఫలమౌతున్నదని, వారు దేశంలో ఉద్రిక్త స్థితిని కలిగిస్తున్నారని భారతీయ జన సంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషీ ఇటీవల ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ విమర్శించారు. స్థానిక మండలం జన సంఘం ఆధ్వర్యాన ఏర్పాటయిన ఈ సభకు జిల్లా సంఘం సహాయ కార్యదర్శి శ్రీ డి. జయప్రదరావు అధ్యక్షత వహించారు.

శ్రీ జోషీ జనసంఘం విధానాలను, కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రభుత్వం నేడు దేశాన్ని పరిపాలించడానికి శక్తిహీనంగావున్నట్టు నిరూపితమయినదని పేర్కొన్నారు. పన్నుల భారంతో ప్రజలు కృంగిపోతున్నారని, దేశంలో అవినీతి పెచ్చు పెరుగుతున్నదని చెబుతూ అందుకు అధికార పక్షంలోని ఉన్నత వ్యక్తులను విమర్శించారు. వ్యయంలో దుబారా తగ్గించాలని శ్రీ జోషీ పేర్కొన్నారు. రాజ్యాంగం 17 వ సవరణ ప్రతిపాదన ఉపసంహరించాలని ఆయన అన్నారు. కాంగ్రెసు అధికారం నుంచి తొలగిందానికి జనసంఘాన్ని బలపరచవలసిందిగా ఆయన కోరారు.

రాజకీయ బాధితుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు

ఆంధ్రప్రదేశ్ రాజకీయ బాధితుల కన్వీనర్ వివరణ

దేవరపల్లి, ఏప్రిల్ 10—జాతీయ ఋణ ఉపకార వేతనాలు రాజకీయ బాధితుల పిల్లలకు చెల్లించే విషయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ బాధితుల కన్వీనర్ శ్రీ కె. విశ్వనాథం తాను జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగా ప్రభుత్వంనుంచి పొందిన జవాబును ఒక ప్రకటనద్వారా తెలియ జేశారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ బాధితుల కన్వీనర్ (గుంటూరుజిల్లా)కు జాతీయ ఋణ ఉపకార వేతనం పథకం ప్రకారం ఒక విద్యార్థి (స్కాలర్) ఋణ ఉపకార వేతనం మొత్తంతో సమానంగానూ, అంతకు పైబడిగానీ ఏదైనా ఇతర సంస్థ నుంచి సహాయం పొందినట్లయితే జాతీయ ఋణ ఉపకార వేతన పథకం తాలూకు ఉపకార వేతనానికి అర్హుడుకాడు. ఇతర సంస్థల నుంచి పొందే సహాయం ఈ ఉపకార వేతనం కంటే తక్కువైనట్లయితే ఆ సంస్థలద్వారా విద్యాసౌకర్యాల రూపంలో తనకు ముట్టిన మొత్తాన్ని మినహాయించి తరువాత ఈ ఋణం యివ్వబడును.

చెరుకు పండించే రైతులకు బోనస్

కిర్లంపూడి షుగర్ మిల్స్ ఉత్పత్తిదారుల సంఘం విజ్ఞప్తి

మల్లాం, ఏప్రిల్ 10—కిర్లంపూడి షుగర్ మిల్సు చెరుకు ఉత్పత్తిదార్ల సంఘం, (పిఠాపురం) సర్వసభ్య సమావేశం ఫ్యాక్టరీ రిక్రియేషన్‌క్లబ్ భవనంలో ప్రెసిడెంట్ శ్రీ కె. వి. కొండలరావు అధ్యక్షతను ఇటీవల జరిగింది.

ఫ్యాక్టరీలు విదేశాలకు పంచదార ఎగుమతికి ఎర్ర పంచదార తయారు చేస్తున్నప్పటికీ, తెల్ల పంచదార దిగుబడిపై లెక్కకట్టి చెరుకునకు ధర నిర్ణయిస్తున్నారని, దానివల్ల రైతులకుధర తక్కువ గిడుతున్నదని, కాన ఎర్ర పంచదార తయారు చేస్తున్న ఫ్యాక్టరీలకు సబ్సిడీ చేస్తున్న చెరకునకు ఎర్రపంచదార దిగుబడిపై ధర నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

1958_59, 59_60 సీజనులకు వచ్చే 1960_61, 61_62 సీజనులకు కూడా ఫ్యాక్టరీలు రైతులకు యివ్వవలసిన బోనసు గురించి వేరొకనిపుణుల కమిటీని నియమించి మొత్తం నాలుగు సంవత్సరాలకు రావలసిన బోనసు రైతులకు వెంటనే యిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అనంతపురం గిల్డ్ ఆఫ్ సర్వీస్ వార్షికోత్సవం

అనంతపురం, ఏప్రిల్ 10—స్థానికసేవా సమాజం (గిల్డ్ ఆఫ్ సర్వీస్) వార్షికోత్సవం మొన్న ఇక్కడ జరిగింది. కేంద్ర గిల్డ్ ఆఫ్ సర్వీస్ వైస్ చైర్మన్, సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ కార్యదర్శి అయిన శ్రీ. యస్. ఆర్. వెంకటరామన్ అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్, సేవాసమాజం అధ్యక్షుడు అయిన శ్రీ మజరుల్ హక్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీమతి వసుంధరమ్మ నివేదిక సమర్పించారు.

శ్రీ కల్లూరు సుబ్బారావు సేవాసమాజం కార్యక్రమాలలో స్త్రీలు ముందంజ వేయాలన్నారు. శ్రీమతి జైమ్మి సుబ్రహ్మణ్యం శిక్షణ్ హార్ బ్లాకుకు శంకుస్థాపన చేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. పిల్లలు నాటికలు, నాట్యములు, ఏకోప కార్యక్రమములు ప్రదర్శించారు.

వల్లవరం-మావుళ్లులో గ్రంథాలయంవార్షికోత్సవం

అడ్డతీగెల, ఏప్రిల్ 10—తూర్పు గోదావరి జిల్లా అడ్డతీగెల సమితికి చెందిన వల్లవరం-మావుళ్లలో శ్రీరామరాజ గ్రంథాలయం ద్వితీయ వార్షికోత్సవం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అనంత పీర్రాజు అధ్యక్షతను జరిగింది.

బి. డి. ఓ. శ్రీ బండ్రెడ్డి వెంకటస్వామి, డిప్యూటీ తహసీల్దారు శ్రీ బి. వి. వి. గున్నేశ్వరరావు శ్రీ బి. హెచ్. వి. రమణారావు గ్రంథాలయాల ఆవశ్యకత, వయోజన విద్యాలయాల ప్రాముఖ్యం గురించి మాట్లాడారు.

శ్రీయుతులు హనుమంతు సత్యనారాయణ (అధ్యక్షులు) గోము బాంరాజు (కార్యదర్శి) వి. ఇ. సామ్యూల్ (కోశాధికారి) యం. సూర్యనారాయణరాజు యన్. వాడవల్లి. కె. కె. మూర్తి. కుమారి వై. సరోజినిగార్లతో గ్రంథాలయ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో గ్రంథాలయ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శ్రీ రాజా మధుపీటి జగన్నాథదేవు అధ్యక్షత వహించారు.

సభలో పాల్గొన్న కొందరు అక్కడి కక్కడే గ్రంథాలయం అధ్యక్షులైన శ్రీ హనుమంతు సత్యనారాయణకు రు. 118_02 పైసలు విరాళాలు అందజేశారు.

పల్లెలు : బస్తీలు

గుంటూరు : గుంటూరు జిల్లా సున్నం బట్టీల యజమానుల సంఘం శ్రీ అబ్బూరి వెంకటయ్య అధ్యక్షతన సమావేశమై క్రింది వారితో సూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. శ్రీయుతులు అబ్బూరి వెంకటయ్య (అధ్యక్షుడు), మందాటి వెంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు), భైరబోయిన బాలకోటయ్య (కార్యదర్శి), కోగంటి శ్రీనివాసరావు(సహాయ కార్యదర్శి), తిరిపీడ చినకేశవయ్య (కోశాధికారి), మరికొందరు సభ్యులు.

నెల్లూరు : నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట గ్రామంలో గత నెల్లవ తేదీన యువజన కాంగ్రెసు భవన నిర్మాణ సహాయార్థం నెల్లూరు జాతీయ కళామండలివారు "భక్త పొదుపు ఉద్యమం సహాయార్థం విజయవాడ శ్రీ శ్రీనివాసా కళా నాట్యమండలివారు "కుశలవ" నాటకాన్ని ఇటీవల తేలప్రోలు గ్రామంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు రు 3,600 వసూలు అయింది. ప్రదర్శనాన్ని వీరవల్లి సమితి ఏర్పాటు చేసింది.

పెసర్లంక : రేపల్లెకు ఆరు మైళ్ళలోని పెసర్లంకలో రేపల్లెపంచాయతీసమితి ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణ కేంద్రం గత 29 వ తేదీ నుంచి ప్రారంభింపబడినది. ప్రారంభోత్సవం తెనాలి ఆర్. డి. వా. శ్రీ అకెళ్ళ సత్యనారాయణమూర్తి చేశారు. సమితి ప్రెసిడెంట్ శ్రీ ఉన్నవ చింపయ్య జాతీయ జండా ఎగురవేశారు. శ్రీ చింపయ్య మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి స్త్రీలు ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని ఉద్బోధించారు. శ్రీ జి. వి. సుబ్బారావు (బి.డి.వా.) కూడా మాట్లాడారు. శ్రీ జి. వేణుగోపాలరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

హనుమాన్ జంక్షన్ : జాతీయ ఋణ ఉద్యమం సహాయార్థం విజయవాడ శ్రీ శ్రీనివాసా కళా నాట్యమండలివారు "కుశలవ" నాటకాన్ని ఇటీవల తేలప్రోలు గ్రామంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు రు 3,600 వసూలు అయింది. ప్రదర్శనాన్ని వీరవల్లి సమితి ఏర్పాటు చేసింది.

ఆదోనిలో మంచినీటికి ఎద్దడి

ఆదోని, ఏప్రిల్ 10— ఎండలు తీవ్రమవడంతో దాదాపు 70 వేల మంది జనాభాగల ఆదోనిలో మంచినీటికి ఎద్దడి ప్రారంభమయినది. వీధి కొళాయిలవద్ద కలహాలు ప్రారంభమయినాయి.

మునిసిపాలిటీవారు నీటి సరఫరాను తగిన విధంగా చేయాలని పౌరులు కాంక్షిస్తున్నారు.

విజయవాడ దేశీయ వైద్య సంఘం వారికోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 10—విజయవాడ దేశీయ వైద్య సంఘం 26 వ వార్షిక మహాసభ డాక్టర్ ఎం. నారాయణమూర్తి అధ్యక్షతను జరిగింది. దేశీయ వైద్య సంఘం స్థాపింపబడిన లగాయతు నేటివరకు జరిగిన కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీ అవనిగడ్డ నాగభూషణం వివరించారు.

డాక్టర్లు ఎం. ఎస్. చక్రవర్తి. వై. ఆర్. శర్మ. డి. వి. ఎస్. సూరి మొదలైనవారు భావి కార్యక్రమం గురించి ప్రసంగించారు. తరువాత జరిగిన ఎన్నికలలో ఆంధ్ర ఆయుర్వేదబోర్డు ఉపాధ్యక్షులు కవిరాజ మోహన్‌ను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

గుంటూరులో ఇంటి పన్నుల బకాయిలు

ప్రప్రథమంగా 96 శాతం వసూలు

సిబ్బందికృషికి చెయిర్మన్ శ్రీ హనుమయ్య ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గుంటూరు, ఏప్రిల్ 10—

గుంటూరు మునిసిపాలిటీ చరిత్రలో ప్రప్రథమంగా, గత మార్చి నెలాఖరువరకు బకాయిలోవున్న ఇండ్ల పన్నులను 96 శాతం వసూలుచేసి స్థానిక పురపాలక సంఘం సిబ్బంది గణనీయమయిన కృషిచేశారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య ఈ సందర్భంలో నిన్న సాయంత్రం ఒక సభ ఏర్పాటుచేసి పన్నులు వసూలు చేసిన సిబ్బందిని అభినందించారు. వారు సల్పిన సమర్థనీయమయిన కృషిని చైర్మన్ ప్రశంసించారు, గరిష్ట పన్నులు వసూలుచేసిన బిల్లు కలెక్టరకు శ్రీ హనుమయ్య రజత పాత్రలను బహూకరించారు. సిబ్బంది చిత్తశుద్ధి, అవిరళ కృషికి వారిని ప్రోత్సహించి, గౌరవించడానికి ప్రభుత్వం సర్వదా సంసిద్ధంగానే వుంటున్నదని శ్రీ హనుమయ్య తన ప్రసంగంలో పేర్కొన్నారు. మునిసిపాలిటీలోని మిగతా శాఖలవారుకూడా బిల్లు కలెక్టర్లను అదర్శప్రాయంగా తీసుకోగలరని శ్రీ హనుమయ్య ఆశాభావం వెలిబుచ్చారు.

వైస్-చైర్మన్ శ్రీ ఎస్. అంకయ్య ప్రసంగిస్తూ, పన్నుల వసూళ్ళు పూర్తిగా బిల్లు కలెక్టర్లచే జరుపబడిన పన్నూరు. ఆఫీసర్లను ప్రశంసించడం యుక్తం కాదని, వారికి అనవసరమయిన ప్రచారం యివ్వబడుతుందని, అసలు కృషి ఇతరులు చేస్తారని ఆయన అన్నారు.

కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ అమూల్యమయిన సలహాలు యిచ్చిన చైర్మన్‌కు కృతజ్ఞత వెల్లడించారు. చైర్మన్ పదవికి వచ్చిన వెంటనే సిబ్బందికి తగు ప్రోత్సాహ మిచ్చారని. తద్వారా వసూళ్ళు సిబ్బంది తమ పని తీవ్రంగా చేయడానికి ఆయన దాన్యులని పేర్కొన్నారు. ఆ విధంగా మునిసిపాలిటీకి మంచిపేరు తీసుకువచ్చారన్నారు.

అమూల్యమయిన కృషి చేసి నందుకు ముఖ్యంగా రెవిన్యూ ఎన్‌స్పెక్టర్ శ్రీ దోళ్ళ నాగభూషణం గారిని కమిషనర్ అభినందించారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ 13వ తేదీన పదవీ విరమణ చేయవలసి వున్నది.

తెనాలిలో పౌర గ్రంథాలయ సదస్సు

గుంటూరు ఎల్. ఎల్. ఎ. ఆధ్వర్యాన 18, 19 తేదీలలో

గుంటూరు, ఏప్రిల్ 10— గుంటూరు జిల్లా లోకల్ బ్రాంచి అథారిటీ ఆధ్వర్యాన పౌర గ్రంథాలయాల సదస్సు ఏప్రిల్ 18, 19 తేదీలలో తెనాలిలో జరుగుతుంది. ఈ సదస్సును ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు. పురపాలక శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభకు అధ్యక్షత వహిస్తారు. గ్రంథాలయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. రాఘవరెడ్డి ఈ సదస్సును నిర్వహిస్తారు.

ఈ సదస్సులో జిల్లాలో గ్రామ గ్రామాన గ్రంథాలయ సేవచేయడానికి అవసరమైన ఏర్పాట్లను గురించి చర్చిస్తారు. నేరు గ్రంథాలయ నిర్వహణలో ఎదురౌతున్న అనేక సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి తగు సూచనలు చేయబడతాయి.

గుంటూరు జిల్లాలోనూ, ఇతర జిల్లాలలోనూ పనిచేస్తున్న గ్రంథాలయాల కార్యకర్తలు, గ్రంథాలయోద్యమం అభిమానులు ఈ సదస్సులో పాల్గొనాలని లోకల్ బ్రాంచి అథారిటీ చైర్మన్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏప్రిల్ ఎనిమిదవ తేదీ రాత్రి మద్రాసు కార్పొరేషన్‌కు చెందిన ఒక కౌన్సిలర్‌ను హత్యచేయడానికి ప్రయత్నించిన సందర్భంలో నలుగురిని అరెస్టు చేశారు.

నిడదవోలు టౌనుహాలు వార్షికోత్సవం

నిడదవోలు, ఏప్రిల్ 10— నిడదవోలు టౌనుహాలు 22 వ వార్షికోత్సవం మొన్న అయిదవ తేదీన టౌనుహాలు ఆవరణలో శ్రీ సుబ్బరాజు అధ్యక్షతను జరిగింది. టౌనుహాలు కార్యదర్శి శ్రీ వెలగల వెంకట కానిరెడ్డి నివేదికను సమర్పించారు.

డాక్టర్ బి. వి. యల్. యన్. రాజును తిరిగి టౌనుహాలు ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు. డాక్టర్ యన్. రామదాసును ఉపాధ్యక్షుడుగాను, జనాబ్ సురాబుద్దీన్‌ను, శ్రీ కానిరెడ్డిని కార్యదర్శులుగాను, శ్రీ డి. యన్. శాస్త్రిని కోశాధికారిగాను కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

టౌనుహాలు స్థలం యిచ్చిన జనాబ్ బహాబుసాహెబు చిత్రపటాన్ని శ్రీ సుబ్బరాజు ఆవిష్కరించారు. శ్రీ అబ్దుల్ అజీజ్‌ను శాశ్వత సభ్యులుగా ఎన్నుకొన్నారు.

విజయవాడలో వాణిజ్య శిక్షణ కోర్సుకు ప్రారంభోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 10— పదిరోజుల పాటు ఇక్కడ నిర్వహించబడే వాణిజ్య శిక్షణ కోర్సుకు ప్రాంతీయ ఉత్పత్తి సాధన మండలి (మద్రాస్) డైరెక్టర్ శ్రీ ఎం. గోపాలరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ఉత్పత్తి సాధన మండలి స్థానికశాఖ ఆధ్వర్యాన ఈ కోర్సు నిర్వహించబడుతున్నది.

స్థానిక శాఖవారు నిర్వహించిన ఇటువంటి కోర్సులలో ఇది రెండవది. అల్యూమినియం. సిమెంట్, ఎరువులు, కన్స్ట్రక్షనరీ మొదలయిన పరిశ్రమలకు చెందిన ఏడుగురు వ్యక్తులు ఈ కోర్సులో పాల్గొంటున్నారు.

విజయవాడలోని నాస్తిక కేంద్రం

ముఖ్యమంత్రి సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 10—విజయవాడలో హరిజన కాలనీ నిర్మించాలని, హరిజనులకు నివేశస్థలాలుమంజూరుచేయాలని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని అభ్యర్థిస్తూ మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శ్రీ గోరా నాస్తిక కేంద్రాన్ని, వాసవ్య విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ దేవానందం ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించి హరిజనవాడ నిర్మాణానికి తోడ్పడవలసిందిగా అభ్యర్థించారు.

లోగడ పురపాలక సంఘం పటమటలో పది ఎకరాల స్థలాన్ని హరిజన కాలనీకింద సేకరించడం జరిగింది. అయితే ఆస్థలాన్ని మహిళా కళాశాలకు యిచ్చారు.

మెమొరాండం పరిశీలించి తగు చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

దంపతుల ఆత్మహత్య

బందరులో విషాద సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 10— స్థానిక బుట్టయపేటలో నివసిస్తున్న వాకా రామారావు (30) అతనిభార్య నాంచారమ్మ (25) అనువారు ఎంజిన్ త్రాగి చనిపోయినట్టు తెలుస్తున్నది.

పనిపోయిన రామారావు ఫ్యాక్టరీడ్రైవరుగా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా వున్నాడని, ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంగా ఎంజిన్ తనుత్రాగి, తనభార్యకు కూడా బలవంతంగా యిచ్చాడని చెప్పబడుతున్నది.

ప్రభుత్వ అనుపత్రికి తీసుకొని వెళ్లిన తర్వాత భార్యాభర్తలిద్దరు అక్కడే చనిపోయారు. శవపరీక్ష జరిగినది. రాబర్టసన్‌పేట పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ మధ్య ఇంగ్లీషుపాలెంలో కూడా భార్యాభర్తల ఆత్మహత్య సంఘటన ఒకటి జరిగింది.

ఇటీవలనే స్థానిక ఈదేపల్లి దేవాలయంలో ఒక యువకుడు ఎంజిన్ త్రాగి చనిపోయాడనే వార్త వినవచ్చింది. ఇలాటి విషాద సంఘటనలు ఈ మధ్య కాలంలో యిక్కడ ఎక్కువగా జరుగుతున్నాయి.

ఆకాశవాణి

ఆదివారం, ఏప్రిల్ 12

(శక 1886 చైత్ర 23)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని ; కాశీ కృష్ణాచార్య బృందీనాయనం సుప్రభాతం, 6-55 సూక్తి ముక్తావళి, బైబిల్ పఠన, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 సుబద్ధ సంగీత్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 ప్రాంజలి, 8-30 పాంచాలి (పిల్లల కార్యక్రమం). మ॥ 12-30 వయోలిన్, 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుంచి రిలే), 1-50 తెలుగులోవార్తలు, 3-00 హైదరాబాద్ వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ వలె, 7-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి. 8-30 ఫిల్మ్ సంగీతం, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఆంగ్ల కార్యక్రమం, 9-25 ఈ నెల పాట, 9-45 లలిత సంగీతం : వి. సరస్వతి, 10-00 డి. సూర్యప్రభ : వయోలిన్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-30 అమరవాణి (సంస్కృత కార్యక్రమం). 7-45 ఖ్యాయంహుస్సేన్; సారంగి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 బృందగానం, 8-30 ఎస్. ఎ. మహద్‌కర్ ; సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమం, 1-50 తెలుగులో వార్తలు, 2-20 బాల వినోదం (పిల్లల కార్యక్రమం,) 3-00 రేడియో నంక్షిప్తచిత్రం, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 నగరవాణి, 7-00 తెలుగులో వార్తలు, 7-30 అభిజ్ఞుల అభిప్రాయం, 7-45 చిత్రసీమ, 8-15 ఆంగ్ల ప్రసంగం, 8-25 విరామ సంగీతం. 8-30 ఎమ్. ఆర్. గౌతం : ఖయాల్, 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-45 హైదరాబాద్ బి వలె, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

322.6 మీ (930 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 జయలక్ష్మీ సంతానం, ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి : వయోలిన్, పి. సుబ్బారావు : మృదంగం, మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 కదంబం. 2-20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 "తుమ్మెదా" - సంగీత రూపకము నుంచి పాటలు. 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్ల కార్యక్రమం, 9-25 విరామ సంగీతం, 9-45 సంగీతామృతం ద్వారం వెంకటస్వామి నాయుడు : వయోలిన్, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 చిత్రగానం, 8-30 మధురగీతం, 8-15 డి. కె. జయరామన్ ఆల్. వెంకటరామశాస్త్రి : వయోలిన్, కాకైక్కుడి ఆర్. మణి : మృదంగం. మ॥ 12-30 కీర్తనమాల, 1-00 హిందూస్థానీ సంగీతం : ఓంకార్‌నాథ్ ఠాకూర్. 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. 2-25 టి. వి. కుప్పుస్వామి 3-00 నెలవంక నాటిక (తెలుగు) రచన : రాంపురి వెంకట సత్యనారాయణరావు. సా॥ 5-30 డి. శాంత, 7-30 కౌసల్యా రామకృష్ణారెడ్డి : వీణ. 8-00 డి. శాంత, 8-45 రేడియో న్యూస్‌రీల్. 8-55 విరామ సంగీతం, 9-00 పి. లీల, 9-45 సంగీతామృతం : టి. కె. రంగాచారి, 10-30 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-40 ఆంగ్లమున వార్తలు, 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 వీణ : నిలయ విద్వాంసులు, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 మద్రాస్ ఎ వలె. మ॥ 10-45 అట విడుపు : (పిల్లల కార్యక్రమం, 11-30 కళారంగం - మలయాళ కదంబ కార్యక్రమం, 12-30 సూర్యకాంతి, 1-00 వార్తాగోష్ఠి, 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధుర గీతం, సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం). 7-00 తెలుగులో వార్తలు. 7-15 బ్లాక్‌నెట్ : నిలయ విద్వాంసులు. 7-45 మద్రాస్ ఎ వలె. 8-30 కౌసల్యా రామకృష్ణారెడ్డి, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఆంగ్ల కార్యక్రమం, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-35 జన గణ మన, ప్రసార సమాప్తి.

తాము [illegible] గా నిర్వహిస్తున్న పాఠశాలను కోరుకొండ సమితికి అప్పగించిన ప్రముఖ విద్యావేత్త శ్రీ మరంగంటి వెంకటాచార్యులు

ఆదోని తాలూకాలో శిస్తు వసూలు వాయిదా

పంటలు దెబ్బతిన్న ఫలితంగా కలెక్టర్ ఉత్తర్వు

ఆదోని, ఏప్రిల్ 10—ఆదోని తాలూకాలోని ఆదోని, కౌతాళం పిర్కాలలో పంటలు దెబ్బ తిన్నందున 29 గ్రామాలలో భూమి శిస్తు వసూలు చేయడాన్ని జిల్లా కలెక్టర్ తాత్కాలికంగా ఆపుదల చేశారు.

జిల్లా పరిషత్, హైస్కూల్, పంచాయతీ సమితులు ఆయా ప్రాంతాలలో ప్రజలకు జీవనోపాధి కలిగించడానికై పనులు ప్రారంభించాలని కూడా కలెక్టర్ కోరారు.

నిజామాబాద్‌లో మునిసిపల్ పన్నుల వసూలు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10—నిజామాబాద్ నగర మునిసిపాలిటీ 1963_64 సంవత్సరంలో 3,70,644 రూపాయల 20 నయాపైసల పన్నులలోను 6,80,440 రూపాయల 38 నయా పైసలు వసూలు చేసింది.

అంతకు మొత్తాన్ని వసూలు చేసిన ఈ కీర్తనగర మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. నాగభూషణరావును దక్కుతుంది. గత ఏడాది 7,41,990 రూపాయల 47 నయా పైసలు పన్నులలోను 2,96,310 రూపాయల 15 నయ

డెయిరీ సైన్స్ కళాశాల

నేషనల్ డెయిరీ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ (భారత ప్రభుత్వం)

ఎడ్మిషన్ నోటీసు

కర్నాల్‌లోని నేషనల్ డెయిరీ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఎం. ఎస్. సి. (డెయిరీ యింగ్) మొదటి సంవత్సరం. డెయిరీయింగ్‌లో (డెయిరీ హజ్‌బండ్రీ) బి. ఎస్. సి. డెయిరీయింగ్ (డెయిరీ టెక్నాలజీ)లో బి. యస్. సి. మరియు గౌరవ రిసెర్చి వర్కర్స్ కోర్సులోను, అడిగోడి ఏ. వా. బెంగుళూర్ వద్దకల సదరన్ రీజినల్ స్టేషన్ అఫ్ ది నేషనల్ డెయిరీ ఇన్‌స్టిట్యూట్‌లో బోధించే ఐ. డి. డి. (డెయిరీ హజ్‌బండ్రీ), ఐ. డి. డి. (డెయిరీ టెక్నాలజీ) మరియు గౌరవ రిసెర్చి వర్కర్స్ కోర్సులలో ప్రవేశించడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అచ్చువేయబడిన ప్రాస్పెక్టస్, మరియు దరఖాస్తు పత్రాలు (ప్రిన్సిపాల్, డెయిరీ సైన్స్ కళాశాల వారికి రు. 1-50 న.పై. క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా నగదు ద్వారా చెల్లించిన పొందవచ్చును. మనియార్డర్లు అంగీకరించబడవు. భారతదేశంలో డెయిరీ శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలు "హ్యాండ్ బుక్ అఫ్ డెయిరీ ట్రెయినింగ్ ఇన్ ఇండియా" అనే పుస్తకంలో ఇవ్వబడినవి. క్రాస్ చేసిన రెండు రూపాయల పోస్టల్ ఆర్డర్ అదనంగా పంపిన లభించగలదు.

ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారం కోసం పంపిన దరఖాస్తుతో పాటు స్వీయ చిరునామా కల కవరు (26×11 సెం. మీ. సైజు) ఇతవరచాలి. వివిధ కోర్సులకు లభించే సీట్ల సంఖ్య ఈ క్రింది విధంగా వున్నది:

వరుస సంఖ్య	కేంద్రం పేరు	కోర్సు పేరు	సీట్ల సంఖ్య
1.	నేషనల్ డెయిరీ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, కర్నాల్.	ఎం.ఎస్ సి.(డెయిరీఇంగ్)	20 సీట్లు
		డెయిరీఇంగ్‌లో బి.ఎస్ సి. (డెయిరీఇంగ్ హజ్‌బండ్రి)	12 సీట్లు
		డెయిరీఇంగ్‌లో బి.ఎస్ సి. (డెయిరీ టెక్నాలజి)	20 సీట్లు
		ఐ.డి.డి. (డెయిరీ టెక్నాలజి)	12 సీట్లు
		ఆనరరీ రిసెర్చి వర్కర్స్	14 సీట్లు
2.	సదరన్ రీజినల్ స్టేషన్ అఫ్ ది నేషనల్ డెయిరీయింగ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, బెంగుళూరు.	ఐ.డి.డి. (డెయిరీ హజ్‌బండ్రి)	15 సీట్లు
		ఐ.డి.డి. (డెయిరీ టెక్నాలజీ)	20 సీట్లు
		ఆనరరీ రిసెర్చి వర్కర్స్	19 సీట్లు

వీటిలో 15% సీట్లు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు కేటాయించబడినవి. మరియు 5% షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినవి. ఐ.డి.డి. కోర్సులు ఇతర కేంద్రాలలో బోధింపబడును. అవి ఏవన: (1) డెయిరీ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్-అరే, బొంబాయి-65, (2) ది ఇన్‌స్టిట్యూట్ అఫ్ అగ్రికల్చర్, ఆనంద్, (3) అలహాబాద్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్, అలహాబాద్, మరియు (4) ది వెస్ట్ బెంగాల్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ డెయిరీఇంగ్, హరీన్‌ఘట్టా, పి ఒ మోహన్‌పూర్, జిల్లా నాడియా, పశ్చిమ బెంగాల్. అభ్యర్థులు దరఖాస్తులు పంపేటప్పుడు వారు ఏ ఇతర కేంద్రాలలోనైనా ప్రవేశానికి దరఖాస్తు చేసినట్లయితే స్పష్టంగా పేర్కొనాలి.

వరుస సంఖ్య	కేంద్రం పేరు	కోర్సు పేరు	సీట్ల సంఖ్య
1.	డెయిరీ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్, బొంబాయి.	ఐ.డి.డి. (డెయిరీ టెక్నాలజీ)	30 సీట్లు
2.	ఇన్‌స్టిట్యూట్ అఫ్ అగ్రికల్చర్, ఆనంద్.	డెయిరీఇంగ్‌లో (డెయిరీ టెక్నాలజీ) బి.ఎస్ సి.	20 సీట్లు
		ఐ.డి.డి. (డెయిరీ టెక్నాలజీ)	25 సీట్లు
3.	అలహాబాద్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్, అలహాబాద్.	ఐ.డి.డి. (డెయిరీ హజ్‌బండ్రీ)	25 సీట్లు
4.	ది వెస్ట్ బెంగాల్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ డెయిరీఇంగ్, హరీన్‌ఘట్టా.	ఐ.డి.డి. (డెయిరీ టెక్నాలజీ)	20 సీట్లు
		ఐ.డి.డి. (డెయిరీ హజ్‌బండ్రీ)	10 సీట్లు

రాష్ట్ర ప్రభుత్వాలద్వారా పంపబడగోరు విద్యార్థులు ఈ దిగువ పేర్కొన్న సరియైన అధికారితో సంప్రతించాలి: అ అభ్యర్థులు, తమ దరఖాస్తులను ఈ ఇన్‌స్టిట్యూట్‌వారు నిర్ణయించిన ఫారంలో కూడా పంపాలి:

1. మిల్క్ కమిషనర్, పంజాబ్, చండీఘర్—రాష్ట్రం—పంజాబ్.
2. డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ, సిమ్లా-4. రాష్ట్రం—హిమాచల ప్రదేశ్.
3. ది రిజిష్ట్రార్, కోఆపరేటివ్ సొసైటీస్, లక్నో, రాష్ట్రం—ఉత్తరప్రదేశ్.
4. డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ వెటెరినరీ సర్వీసెస్, కటక్, రాష్ట్రం—ఒరిస్సా.
5. ది డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ, పాట్నా. రాష్ట్రం—బీహార్.
6. ది మిల్క్ కమిషనర్, హైదరాబాద్, రాష్ట్రం—ఆంధ్రప్రదేశ్.
7. ది సెక్రటరీ, అగ్రికల్చర్ (యానిమల్ హజ్‌బండ్రీ) త్రివేంద్రం, రాష్ట్రం—కేరళ.
8. ది ప్రిన్సిపల్ ఆఫీసర్, వెటి. అండ్ యానిమల్ హజ్‌బండ్రీ శాఖ, మనాపూర్ టెరిటోరియల్ కౌన్సిల్, ఇంఫాల్, రాష్ట్రం—మణిపూర్.
9. ది డెయిరీ డెవలప్‌మెంట్ కమిషనర్, ఓల్డ్ సెక్రటేరియట్, బొంబాయి-32, రాష్ట్రం—మహారాష్ట్ర.
10. ది సెక్రటరీ, డిపార్టుమెంట్ అఫ్ అగ్రికల్చర్, భోపాల్, రాష్ట్రం—మధ్యప్రదేశ్.
11. ది చీఫ్ సెక్రటరీ, డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్, కోహిమా. రాష్ట్రం—నాగాలాండ్.
12. ది డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ వెటెరినరీ డిపార్టుమెంట్, గౌహతి, రాష్ట్రం—అస్సాం.
13. ది డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ వెటెరినరీ సర్వీసెస్, బెంగుళూరు, రాష్ట్రం—మైసూర్.
14. ది సెక్రటరీ టు గవర్నమెంట్ అఫ్ మద్రాసు, ఆహార, వ్యవసాయ శాఖ, మద్రాసు, రాష్ట్రం—మద్రాసు.
15. ది డైరెక్టర్ అఫ్ యానిమల్ హజ్‌బండ్రీ అండ్ వెటెరినరీ సైన్సెస్, జమ్మూ అండ్ కాశ్మీర్ ప్రభుత్వం, శ్రీనగర్, రాష్ట్రం జమ్మూ అండ్ కాశ్మీర్.

ప్రవేశానికి నిర్ణయించిన కనీస అర్హతలు

(ఎ) ఐ. డి. డి. కోర్సులు:

సైన్స్ గ్రూప్‌తో హయ్యర్ సెకండరీ, ప్రీ-యూనివర్శిటీ లేదా దానికి సమానమయిన పరీక్ష, లేదా మిల్క్ ప్రొసెసింగ్ ప్లాంటు / ఐ. డి. డి. (డెయిరీ టెక్నాలజీ / ఐ. డి. డి. డెయిరీ హజ్‌బండ్రీ) డెయిరీ ఫారంలో కోర్సులలో వరుసగా పనిచేసిన రెండేండ్ల ప్రాక్టికల్ అనుభవంతో మెట్రిక్యులేషన్ / దానికి సమానమయిన పరీక్ష. సైన్స్ గ్రూప్‌వారు ఇంగ్లీషు తమ సబ్జక్టులలో ఒకటిగా కలిగివుండాలి. మేథమేటిక్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలను పేర్కొనాలి. సరాసరిని మరియు ప్రతి సైన్స్ సబ్జక్టులోను 45% మార్కులు పొందిన అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును. షెడ్యూల్డు కులాలు / తెగలు అభ్యర్థులు పొందిన మార్కుల శాతం విషయంలో 5% సడలించబడును.

(బి) బి ఎస్.సి డెయిరీయింగ్ కోర్సులలో (పంజాబ్ యూనివర్శిటీ)

మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు ఇంగ్లీషులతో పంజాబ్ యూనివర్శిటీ హయ్యర్ సెకండరీ పరీక్ష లేదా దానికి సమానంగా గుర్తించబడిన ఇతర యూనివర్శిటీ / బోర్డు పరీక్ష. ప్రతి సైన్స్ సబ్జక్టులోను 55% మార్కులు తక్కువ కాకుండా వచ్చిన అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును. ఒక అభ్యర్థి అర్హతలు, సమానమయినవిగా నిర్ణయింపబడిన రీతిలో పంజాబ్ యూనివర్శిటీచే గుర్తించబడనిచో, కళాశాల బాధ్యత వహింపజాలదు.

(సి) ఎం. ఎస్. సి. (డెయిరీఇంగ్) కోర్సు: ఈ దిగువ పేర్కొన్న మేజర్ సబ్జక్టులలో కోర్సు ఇవ్వబడును: (ఎ) డెయిరీ కెమిస్ట్రీ, (బి) డెయిరీ హజ్‌బండ్రీ, (సి) డెయిరీ మైక్రో బయాలజీ మరియు (డి) డెయిరీ టెక్నాలజీ.

పైన పేర్కొన్న స్పెషలైజ్‌డ్ సబ్జక్టులలో దేనిలోనయినా ప్రవేశానికి పంజాబ్ యూనివర్శిటీ ఈ దిగువ కనీస అర్హతలను నిర్ణయించినది:

(i) డెయిరీ కెమిస్ట్రీ: డెయిరీఇయింగ్‌లో బి. ఎస్. సి; బి. ఎస్. సి. (కెమికల్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ); కెమిస్ట్రీ మేజర్ సబ్జక్టుగా బి. ఎస్. సి. (అగ్రి); కెమిస్ట్రీ స్కూల్‌లో బి. ఎస్. సి. (ఆనర్స్); కెమిస్ట్రీ ఆనర్స్‌తో బి. ఎస్. సి. లేదా, కనీసం సరాసరిని 50% మార్కులు మరియు కెమిస్ట్రీ సబ్జక్టులో 50% మార్కులతో బి. ఎస్. సి. ప్యాస్ డిగ్రీ.

(ii) డెయిరీ హజ్‌బండ్రీ, డెయిరీయింగ్ (డెయిరీ హజ్‌బండ్రీ)లో బి. ఎస్. సి; బి. ఎస్. సి. (అగ్రి); బి. వి. ఎస్. సి.

(iii) డెయిరీ మైక్రో బయాలజీ: డెయిరీయింగ్‌లో బి. ఎస్. సి; బి. ఎస్. సి. (మైక్రో బయాలజీ); బి. వి. ఎస్. సి., ఎం. ఎస్. సి. (మైక్రో బయాలజీ స్పెషల్ సబ్జక్టు) లేదా ఎం. బి. బి. ఎస్.

(iv) డెయిరీ టెక్నాలజీ; బి. ఎస్. సి. (డెయిరీయింగ్); డెయిరీయింగ్ (డెయిరీ టెక్నాలజీ)లో బి. ఎస్. సి; బి. ఎస్. సి. (కెమికల్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ).

ఇతర యూనివర్శిటీలనుంచి డిగ్రీలు తీసుకొన్న అభ్యర్థులుకూడా, అ డిగ్రీ పంజాబ్ యూనివర్శిటీలోని అదేవిధమయిన డిగ్రీకి సమాన మయినదిగా గుర్తించబడినచో వారుకూడా అర్హులు.

(డి) పోస్ట్ గ్రాడ్యుయేట్ రిసెర్చికి ఆనరరీ రిసెర్చి వర్కర్: ఈ దిగువ పేర్కొన్న ఏ ఒక్క సబ్జక్టులో నయినా పరిశోధన చేయడానికి వాంఛించే అభ్యర్థులకు ప్రవేశం ఇవ్వబడును:

డెయిరీ కెమిస్ట్రీ, డెయిరీ హజ్‌బండ్రీ, డెయిరీ టెక్నాలజీ, డెయిరీ మైక్రో బయాలజీ, డెయిరీ ఇంజనీరింగ్, డెయిరీ ఎకనమిక్స్ మరియు స్టాటిస్టిక్స్.

ప్రవేశానికి ఎన్నికచేసుకొన్న స్పెషలైజేషన్ బ్రాంచిలో కనీసం మాస్టర్స్ డిగ్రీ, అభ్యర్థి అకడెమిక్ రికార్డుకు ప్రాముఖ్య మివ్వబడును. నేషనల్ డెయిరీ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రిసెర్చి కేంద్రంగా ఆగ్రా, బొంబాయి, మద్రాస్, పూనా, గుజరాత్ మరియు పంజాబ్ యూనివర్శిటీలచే గుర్తించబడినది.

అభ్యర్థులు ఉన్నతశ్రేణిలో తమ డిగ్రీలను తీసుకొన్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్ ఏవిధమయిన స్టైఫండ్ చెల్లించలేదు, ఎటువంటి రుసుములు వుండవు.

పైన పేర్కొన్న అర్హతగా నిర్ణయించిన ఏ పబ్లిక్ పరీక్షలకయినా అభ్యర్థులు హాజరయినా లేదా 1964 మే ఆఖరులోగా హాజరుకావలసివున్నా వారుకూడా దరఖాస్తు చేయడానికి అర్హులు. అయితే ప్రవేశానికి వారి సెలక్షన్ 1964 జులై 1 వ తేదీలోగా అందులో ఉత్తీర్ణులు కావడాన్నిబట్టి అధారపడివుంటుంది. అప్పుడు అర్హతగా పెట్టిన పబ్లిక్ పరీక్షలో కృతార్థులయినట్లు వ్రాతపూర్వకంగావున్న నిరూపణ పత్రం సమర్పించాలి. అయితే, అభ్యర్థులు దరఖాస్తు ఫారానికి జతపరచివున్న ప్రొఫార్మాలో తాము ఆఖరుసారిగా హాజరయిన సంస్థ ప్రధానాధికారినుంచి అర్హతగా నిర్ణయించిన పబ్లిక్ పరీక్షలో తాను కృతార్థుడయినట్లు లేదా హాజరయినట్లు లేదా 1964 మే ఆఖరులోగా హాజరు కావలసివున్నట్లు ఒక సర్టిఫికెట్ తీసుకొని జతపరచాలి.

పోస్టల్ ఆర్డర్‌తోసహా అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ దిగువ చిరునామాకు పంపాలి:

ది ప్రిన్సిపాల్, డెయిరీ సైన్స్ కాలేజి,
నేషనల్ డెయిరీ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, కర్నాల్ (పంజాబ్)

దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేదీ 15 మే 1964.

అంతిమ ఎన్నిక జరగడానికి ముందు, అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇన్‌స్టిట్యూట్ సెలక్షన్ కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావలసి వుంటుంది. DA. 27(5)/64.



విజయవాడ మునిసిపాలిటీ వజ్రోత్సవాల సందర్భంలో గురువారం సభలో రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం

ఆహారధాన్యాల ఉత్తర్వు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంవారి వైఖరి

పట్టువిడుపులు కానరావని వాణిజ్యవర్గాల అసంతృప్తి

కేంద్ర మంత్రి ఆహ్వానంపై రాష్ట్ర సంఘం ప్రతినిధుల ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10—

ఆహార ధాన్యాల లైసెన్సింగ్ ఉత్తర్వును సవరించాలనే వాణిజ్య వర్గంవారి కోర్కెలను గురించి ప్రభుత్వం "పట్టు విడుపుల" ధోరణినీ ప్రదర్శించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వర్తకుల సంఘంవారు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

తమ కోర్కెల ననుసరించి ప్రభుత్వం ఆహార ధాన్యాల లైసెన్సింగ్ ఉత్తర్వును సవరించడంలో విఫలమైన పక్షంలో ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్రంలో టోకు వర్తకులు తమ దుకాణాలను మూసివేయాలని నిర్ణయం గైకొన్నారు.

అయితే, కేంద్ర ఆహార శాఖా మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఆహ్వానంపై రాష్ట్ర ఆహార ధాన్యాల వర్తకుల సంఘం అధ్యక్షి, కార్యదర్శులు శ్రీయుతులు కొత్తూరి సీతయ్య గుప్తా, ఎన్.సత్యనారాయణగుప్తా ఢిల్లీ వెళ్లారు. వీరు ఢిల్లీలో చర్చలు జరపగలరు.

ప్రస్తుత పరిస్థితిని వివరంగా చర్చించడానికి రేపు వస్నెండవ తేదీన ఇక్కడ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వర్తకుల సదస్సుకు అఖిల భారత ఆహార ధాన్యాల వర్తకుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ప్రేమ్‌చంద్ హషీమ్ భాయి రావచ్చునని భావిస్తున్నారు.

శాసనసభ్యులు శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి, ఎం. రాంగోపాలరెడ్డి, కృష్ణారెడ్డి, జిన్న మల్లారెడ్డి, ఎ. నారాయణరెడ్డి నాయకత్వాన బియ్యం వర్తకులు నేటి ఉదయం ఇక్కడ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

బియ్యం కంట్రోల్ ఉత్తర్వును సవరించాలని ఈ ప్రతినిధివర్గంవారు ముఖ్యమంత్రిని కోరారు, ప్రస్తుతం అమలులోవున్న ఉత్తర్వు మూలంగా వర్తకులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని, వాటిని తొలగించవచ్చునని ముఖ్యమంత్రికి సూచించారు.

పశ్చిమ గోదావరి జిల్లా రైసు మిల్లర్ల అభ్యర్థన

పశ్చిమ గోదావరి జిల్లా రైసు మిల్లర్ల సంఘంవారు బంగారు లీగల బియ్యాన్ని దక్షిణ మండలానికి వెలుపల, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో విక్రయించడానికి అనుమతించాలని సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఇక్బాల్‌చంద్‌ను అభ్యర్థించారు.

హైదరాబాద్‌లో చిత్ర కళా ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 10—హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ వారు ఆంధ్ర సారస్వత పరిషత్ సహకారంతో స్థానిక ప్రముఖ చిత్రకారుడు శ్రీ కె. రాజయ్య చిత్రించిన కళాఖండాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు.

ఏప్రిల్ 17వ తేదీన ప్రారంభమయే ఈ ప్రదర్శనలో శ్రీ రాజయ్య చిత్రించిన 70 కళాఖండాలు ప్రదర్శించబడతాయి.

పోరూరు, ఏప్రిల్ 10—భారత జాతీయ సత్యాగ్రహ సమాజ్ అధ్యక్షులు ఈ గోపాలు రామచంద్రరావు ఇక్కడకు రానున్న సందర్భంలో 19 వ తేదీన బహిరంగ సభను ఏర్పాటు చేశారు.

గ్రామాలలోని పేదవర్గాలకు పరపతి సౌకర్యం

ఉదారంగా కలుగజేయాలని హైదరాబాద్ సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10 — గ్రామీణ ప్రాంతంలోని పేద వర్గాలవారికి ఉదారంగా పరపతి సౌకర్యం కలిగిందవలసిన, అవసరం ఎంతైన కలదని జాతీయ సమాభివృద్ధి సంస్థ వైస్-ప్రిన్సిపాల్ శ్రీ సతీష్‌చంద్ర మొన్న ఇక్కడ అన్నారు. గ్రామీణ పరపతి సౌకర్యం వల్ల మామూలుగా ధరావతు కట్టగలిగినవారు ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు.

స్థానిక రోటరీ క్లబ్‌వారు ఏర్పాటుచేసిన సభలో శ్రీ సతీష్‌చంద్ర "సమాజాభివృద్ధి పథకాలు - సమాజంలోని పేదవర్గాలు" అనే అంశంపై ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రజలలో 80 శాతం ఆర్థికంగా వెనుకబడినవారని, ఈ వర్గం ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు చేతివృత్తులవారు, షెడ్యూల్డు కులాలు, తెగలతో చేరివున్నదని వివరించారు.

రిజర్వు బ్యాంకివారు తమ పరపతి విధానాన్ని మార్చుకోవాలని, ప్రాథమిక సహకార సంఘాలను ప్రోత్సహించాలని శ్రీ సతీష్‌చంద్ర సూచించారు. పేద వ్యవసాయదారులకు కొంత నష్టం వచ్చినప్పటికీ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ఋణ సహాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడి కొరతవల్ల రైతులు వ్యవసాయంలో శాస్త్రీయ ప్రయోగాలను జరిపే స్థితిలో లేరని ఆయన వివరించారు.

పంచాయతీరాజ్ ద్వారా గ్రామీణ ప్రజలకు కొత్త నాయకత్వం సమకూరలేదని శ్రీ సతీష్‌చంద్ర అభిప్రాయం వెలిబుచ్చారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలు జయప్రదం చేయడంలో స్వచ్ఛంద సంస్థలు ప్రముఖ పాత్ర వహించవలగునని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు శ్రీ ఇ. జె. తారాపోర్ స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. ఎ. అయ్యర్ వందన సమర్పణ చేశారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ జన్మదినోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 10—మాజీ కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ 57 వ జన్మదినోత్సవం సందర్భంగా జంటనగరాలలోని చర్మకార సంఘాలవారు మొన్న ఇక్కడ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాష్ట్రపతి రోడ్డువరకు ఊరేగింపు జరిపారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ సేవలకు కొనియాడారు. రాష్ట్ర లెదర్‌బోర్డుకు నాలుగవ ప్రణాళికా కాలంలో కేటాయింపును రెండు కోట్లకు పెంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి వెల్లడించారు.

బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామారావు ప్రసంగిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ హరిజనుల ప్రియతమ నాయకుడని చెప్పారు. నగర కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ, శ్రీయుతులు అన్నం విశ్వనాథం, సి. ఐ. ఆంధ్రూస్, ఎల్లయ్య, నరసింహ ప్రభృతులు ప్రసంగించారు.

గురుకుల పద్ధతి విద్య

ఉత్తమమైనదని మంత్రి అప్పారావు వివరణ

విజయవాడ సేవానికేతనం మందిరానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 10—

విద్యార్థులలో క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సచ్ఛీలం పెంపొందడానికి గురుకుల విద్యాలయాలు విశేషంగా తోడ్పడగలవని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడిక్కడ ఉద్బోధించారు.

విజయవాడ, పటమటలంక వద్ద సేవానికేతనం నూతన ప్రార్థన మందిరానికి మంత్రి శ్రీ అప్పారావు నేటి ఉదయం ప్రారంభోత్సవం చేస్తూ, నిష్కాముడులైన సంఘ సేవకులు విద్యాలయాల నిర్వహణలో ప్రముఖ పాత్రను నిర్వహించాలని అన్నారు.

సేవా సదనం నిర్వహణను మంత్రి ప్రశంసించారు.

చక్కని వాతావరణంలో అనాథులైన వారికి విద్య, చేతివృత్తులు దున్నగల వి గరపడం ముదావహమని ఆయన అంటూ, ఈ సంస్థకు వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వం సహాయం చేయగలదని హామీ నిచ్చారు. విద్యార్థుల సంఖ్యను 30 నుంచి 60 కి హెచ్చించాలని ఆయన అన్నారు.

నికేతనం నిర్వహణకు పూర్తి కాలాన్ని వినియోగిస్తున్న శ్రీ ఆత్మానందస్వామి నిస్వార్థసేవకు మంత్రి జోహార్లు అర్పించారు.

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమం కృషిని మంత్రి శ్రీ అప్పారావు సమీక్షిస్తూ, హాస్టల్స్ నిర్వహణకు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులకు సాలినా కోటిన్నర రూపాయలను వ్యయపరచడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రంలో వున్న వెయ్యి హాస్టల్స్ లో దాదాపు 26 వేలమంది విద్యార్థులు వున్నారని మంత్రి వివరించారు. విద్యార్థికి సాలినా 150 రూపాయల వంతున సహాయం చేస్తున్నట్టు ఆయన వివరించారు.

ఇంతకుపూర్వం డాక్టర్ ఎన్. హనుమంతరావు స్వాగతం చెబుతూ ప్రార్థన మందిరం నిర్మాణానికి శ్రీపతి దినవహి అనసూయమ్మ రెండు వేల రూపాయలు భూరి విరాళం ఇచ్చారని, దీనికి తోడు మరొక 1,500 రూపాయలు యివ్వగలమని తెలిపారని వివరించారు.

సేవా నికేతనాన్ని 1956 లో స్థాపించాము, అనాథలైన బాలురకు ఉచిత భోజన, నివాస, విద్య వృత్తి విద్యా సౌకర్యాలు కలుగజేయడం సేవా నికేతనం ఆశయం. దీనికి తోడు ఉచిత వైద్యశాలను కూడా నిర్వహిస్తున్నారు. పటమటలంకలో బందరుకాల్వ ఉత్తర కట్టపై దాదాపు ఎకరం స్థలంలో ఈ సంస్థను నెలకొల్పారు.

గొల్లపూడి పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

భవన నిర్మాణ దాతల చిత్రపటాన్ని విజయవాడ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గ్రంథి లక్ష్మణస్వామి ఆవిష్కరించారు.

శ్రీ స్వామి ఆత్మానంద సేవా సదనం కృషిని వివరించారు. శ్రీయుతులు గుడివాడ పేర్రాజు, బయ్యన వీరరాఘవరావు ప్రసంగించారు.

సేవా నికేతనం కార్యదర్శి శ్రీ శ్రీరాం వెంకట సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

మంత్రి శ్రీ అప్పారావు గంపలగూడెం రాక

గంపలగూడెం, ఏప్రిల్ 10— మద్యపాన నిషేధ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గంపలగూడెం గ్రామం వచ్చిన సందర్భంలో ఏడవ తేదీన గాంధీ సెంటరులో బహిరంగసభ జరిగింది. శ్రీ జి. రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

సభకు శ్రీ కొత్తేపల్లి పద్మనాభరావు అధ్యక్షత వహించారు. శ్రీ కొల్లా నరసింహారావు గంపలగూడెం పంచాయతీ, గ్రామస్థుల తరఫున మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

మహబూబాబాద్, ఏప్రిల్ 10 — మహబూబాబాద్ పట్టణంలో 13వ తేదీనుంచి 22వ తేదీ వరకు శ్రీ సీతారామ కళ్యాణ, పట్టాభిషేక మహోత్సవాలు జరుగుతాయి.

ఈ సందర్భంలో అర్చనలు, వేద పారాయణాలు. ప్రవచనాలు అడిగాగల అనేక కార్యక్రమాలు జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నారు, సంగీత కచేరీలు, నాటక ప్రదర్శనలు కూడా వుంటాయి.

ధరలు

కొబ్బరికాయలు [1000]

విజయవాడ ఏప్రిల్ 10—

విజయవాడలో కొత్తవి	155-00
పాతవి	200-00
రాజమండ్రిలో కొత్తవి	135-00
పాతవి	175-00
అమలాపురంలో కొత్తవి	135-00
పాతవి	170-00
పాలకొల్లులో కొత్తవి	135-00
పాతవి	180-00

బులియన్ మార్కెట్

వెండి 1 కి॥ గ్రా॥	254-00
10 గ్రా॥	2-60

బొంబాయి మార్కెట్

ఆముదం	174-12
శీరుశనగ	238-12
అవిసె గింజలు	41-87
నత్తిగింజలు	97-00

భూటాన్ రాజు హషిమారా పయనం

కలకత్తా, ఏప్రిల్ 10 — భూటాన్ రాజు వాంచుక్ నేటి ఉదయం ఇక్కడినుంచి ఐ.ఏ.సి. ఫ్రెండ్‌షిప్ విమానంలో బయలుదేరి హషిమారా వెళ్ళారు, ఆయన అక్కడ నుంచి భూటాన్ రాజధాని నగరమైన థింపు వెడతారు.

భూటాన్ రాణి, కీర్తిశేషుడైన ప్రధాని దోర్జీ పెద్ద కుమారుడు పాల్జార్ జిగ్మే దోర్జీలు కలకత్తాలోనే ఆగిపోయారు, వారు ఊరక్ నుంచి ఇక్కడికి రానున్న భూటాన్ రాజు పిల్లల కోసం ఎదురు చూస్తున్నారు. ఈవారం ఆఖరులోగా పిల్లలు ఇక్కడికి రాగలరని, ఆ తర్వాత వారు అందరు కలిసి భూటాన్ వెడతారని భావిస్తున్నారు.

ఫస్టుఫారంలో చేరేందుకు పరీక్షలు సమీపిస్తున్నాయి!
ఇప్పుడే
శ్రీ గిరిజా గైడ్
కొనండి!
చిరునవ్వుతో
పై తరగతిలో హర్షోంది!



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkatesw